సమావేశము - VIII
వాల్యూము - 1
నెం. 3

వెల : రూ. 24-50
31 అక్టోబరు, 2017
మంగళవారం,
(శక సం. 1939,
కార్తీక - 11)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>


| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | సభా కార్యక్రమం : ప్రత్యేక ప్రస్తావనలు | ... | 19 |
| III. | లఘు చర్చ : "రాష్ట్రంలో గుడుంబా నిర్మూలన మరియు పునరావాస చర్యల" గురించి | ... | 22 |


J.265

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము – మూడవ రోజు)

## మంగళవారం, అక్టోబరు 31, 2017

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**మిస్టర్ ఛైర్మన్:–** గౌరవ సభ్యులందరికీ నమస్కారం, సభకి స్వాగతం. ఇప్పుడు క్వశ్చన్ అవర్ టేకప్ చేద్దాం. ప్రశ్న నెం.2228. మరొక సారి సభ్యులందరికి తెలియజేసేది ఏమనగా ప్రశ్న ఎంత ఉందో సమాధానం అంతే ఇవ్వండి. అర్థగంట తరువాత సింగిల్ సిగ్నెటరీకి అవకాశం ఇవ్వబడుతుంది. ఈ విషయాన్ని సభ్యులందరూ దృష్టిలో పెట్టుకొని అన్ని ప్రశ్నలకు సహకరించాలని కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (శాసనసభ నియోజకవర్గం):–** అధ్యక్షా, భారతదేశ చరిత్రలో మొట్టమొదటి సారి 28.10.2017వ తేదీ నాడు గ్రూప్ -1 పరీక్షల రిజల్ట్స్ గురించి ప్రకటించడం వలన సెలక్ట్ అయిన విద్యార్థులు చాలా సంతోషంగా మిఠాయిలు తిని ఆనందంలో ఉన్న సమయంలో దానిని నిలిపి వేసినట్లుగా ప్రకటించడం వలన చాలా మంది విద్యార్థులు అయోమయంలో ఉన్నారు. ఈ విషయం గురించి హామీ ఇవ్వకుంటే చాలా మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశాలున్నాయి. దయచేసి ఈ విషయం మీద చర్చించడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:–** మిత్రులారా! బిఎసిలో చర్చించుకున్న ప్రకారం ఏ తీర్మానం గురించి అయినా క్వశ్చన్ అవర్ తరువాతనే దాని గురించి చర్చించడం జరుగుతోంది గానీ, అంతకు ముందు చర్చ జరగదు. తప్పకుండా మీరు చెప్పిన దాని గురించి ఆలోచిద్దాం. ముందుగా క్వశ్చన్ అవర్ పూర్తి చేయడానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

I. ప్రశ్నోత్తరాలు

### అనాథ/నిరాశ్రయ బాలలను వెనకబడిన తరగతుల జాబితాలో చేర్చుట

ప్రశ్న నెం.2228 (21)

శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన అటవీ మరియు వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలోని అనాథ, నిరాశ్రయ పిల్లల జిల్లా వారీ వివరాలు ఏమిటి;

(ఆ) అనాథ & నిరాశ్రయ పిల్లలను వెనకబడిన తరగతుల జాబితాలో బిసి–ఎ కేటగిరి క్రింద వరుస సంఖ్య 55 వద్ద చేర్చిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, ఇప్పటివరకు వారికి జారీ చేసిన కుల ధృవీకరణ పత్రాల సంఖ్య ఎంత;

(ఈ) సదరు పిల్లలకు కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయడంలో రెవెన్యూ అధికారులు జాప్యం చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఉ) అయితే, దానికిగల కారణాలేమిటి?

గౌరవ అటవీ మరియు వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ జోగు రామన్న):– (అ) జిల్లా వారి వివరాలను అనుబంధం రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఆ) అవునండీ.

(ఇ) అనాథ, నిరాశ్రయ పిల్లలకు ఇప్పటివరకు 37 బిసి–ఎ కుల ధృవీకరణ పత్రాలను జారీ చేయడమయింది.

(ఈ) లేదండీ.

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

రాష్ట్రం లోని అనాథ పిల్లల జిల్లావారీ జాబితా

| వరుస | జిల్లా పేరు | అనాథ పిల్లల సంఖ్య |
|---|---|---|
| 1 | అదిలాబాదు | 11 |
| 2 | మంచిర్యాల | 43 |
| 3 | నిర్మల్ | 14 |
| 4 | ఆసిఫాబాద్ | 0 |
| 5 | హైదరాబాదు | 91 |
| 6 | కరీంనగర్ | 51 |
| 7 | పెద్దపల్లి | 6 |
| 8 | జగిత్యాల | 24 |
| 9 | సిరిసిల్ల | 65 |
| 10 | ఖమ్మం | 45 |
| 11 | భద్రాద్రి | 0 |
| 12 | మహబూబ్‌నగర్ | 116 |
| 13 | నాగర్‌కర్నూలు | 3 |
| 14 | వనపర్తి | 25 |
| 15 | గద్వాల్ | 2 |
| 16 | మెదక్ | 42 |
| 17 | సంగారెడ్డి | 12 |
| 18 | సిద్దిపేట్ | 41 |
| 19 | నల్గొండ | 147 |
| 20 | సూర్యాపేట | 12 |
| 21 | యాదాద్రి | 41 |
| 22 | కామారెడ్డి | 0 |
| 23 | నిజామాబాద్ | 48 |
| 24 | మేడ్చల్-మల్కాజిగిరి | 116 |
| 25 | వికారాబాద్ | 0 |
| 26 | రంగారెడ్డి | 0 |
| 27 | వరంగల్-పట్టణ | 7 |
| 28 | భూపాలపల్లి | 4 |
| 29 | మహబూబాబాద్ | 11 |
| 30 | జనగామ | 138 |
| 31 | వరంగల్-గ్రామీణ | 37 |
| | మొత్తం | 1152 |

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్):–** అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో స్పష్టంగా ఆయా జిల్లాల్లో 1,152 అనాథ బాలలు ఉన్నట్లుగా సమాధానం చెప్పారు. అయితే ఎన్ని సర్టిఫికెట్లు ఇచ్చారు అంటే 37 మాత్రమే ఇచ్చినట్లుగా సమాధానం చెప్పారు. అంటే ఈ విషయంలో కొన్ని ఇబ్బందులు జరుగుతున్న మాట వాస్తవమని వారి సమాధానంలో తెలుస్తోంది. అనాథ బాల, బాలికలకు కుల ధృవీకరణ పత్రం ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు, విద్యాలయాల ప్రిన్సిపల్స్ ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవం. ఏ రకంగా కుల ధృవీకరణ పత్రం ఇవ్వాలని చాలా మంది ప్రధాన ఉపాధ్యాయులు నాతో అన్నారు. వారు ఇచ్చిన గైడ్‌లైన్స్‌లో ఏమున్నదంటే విద్యాలయాల కుల ధృవీకరణ నమోదు చేసిన తరువాత దానిని ఆధారంగా చేసుకొని తహాశీల్దారులు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరుగుతోంది. కాబట్టి మీరు ఇచ్చిన జీ.ఓ.లో స్పష్టత లేదు. ఆ స్పష్టత వచ్చే విధంగా సవరణలు చేస్తే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా హెడ్ ఆఫ్ ది ఇన్‌స్టిట్యూషన్స్‌కి సూచనలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ జోగు రామన్న:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ సుధాకర్‌రెడ్డిగారు చెప్పినట్లుగా స్పష్టంగా వారికి జీ.ఓ.కూడా ఇవ్వడం జరిగింది. జీ.ఓ.నెం.124 తేదీ 15.04.2017 ద్వారా అనాథ పిల్లల ఆదాయ, స్థానికత కలిసి ఒకే సర్టిఫికెట్ ఇవ్వడానికి అన్ని ఫామ్స్ తయారు చేసి ఇన్‌స్టిట్యూషన్స్‌కు పంపడం జరిగింది. అయితే ఫామ్ 8ఎ లో declaration by the Institution అని, రెండవది ఫామ్ 8బి లో Application for institute of community, Nativity and date of birth and income certificate అని 8సి లో Intigrated community, Nativity, date of birth అని మరియు అన్నీ కలిపి Intigrated Certificate ఇవ్వడానికి స్పష్టంగా జీ.ఓ. ఇవ్వడం జరిగింది. ఆ వివరాలతో మాకు స్పష్టంగా పంపించకపోవడం వల్ల వచ్చిన 44 అప్లికేషన్స్‌లో 22 అప్లికేషన్స్‌ను రిజెక్ట్ చేయడం జరిగింది. ఆ అప్లికేషన్ యొక్క ఇన్‌స్టిట్యూషన్ ఏ మండలంలో ఉందో ఆ మండలం యొక్క తహాశీల్దారు సర్టిఫికెట్ ఇస్తారు. అలా కానీ వారు అనాథ పిల్లలని అనాథ ఆశ్రమాల ద్వారా మాకు డిక్లరేషన్ ఇస్తేనే వారికి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతోంది. అటువంటి డాక్యుమెంట్స్ ఇవ్వక పోవడం వలన 19 అప్లికేషన్స్‌ను రిజెక్ట్

చేయడం జరిగింది. ఇప్పుడు 124 జీ.ఓ. ప్రకారం వారికి స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కుల ధృవీకరణ పత్రాలను అందజేస్తామని తెలియజేస్తున్నాను.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** మాకు ధృవపత్రం ఇవ్వడానికి సంశయం ఉన్నదని తహశీల్దారుగారు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎందుకంటే ధృవీకరణ పత్రాలను ఇచ్చేది తహశీల్దారు ఆఫీసులోని అధికారులు అని విద్యాలయాల ప్రధానోపాధ్యాయులు అంటున్నారు. ఉదాహరణకు తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోయిన తరువాత వారు పరిశోధన చేసి పిల్లల తల్లిదండ్రులు ఓసీలు కదా ! మేము బీసీ సర్టిఫికెట్ ఎలా ఇవ్వాలనే అనుమానం తహశీల్దారుకు వస్తోంది. ఇలాంటి అనుమానంతో ప్రిన్సిపల్ గానీ, తహశీల్దారు గాని కుల ధృవీకరణ పత్రం ఇవ్వడం లేదు. అలా ఇవ్వకపోవడం వలన కొన్ని పాఠశాలల్లో కొంత మంది విద్యార్థులకు ఎస్ఎస్‌సి సర్టిఫికెట్‌లో 'ఓసి' అని స్పష్టంగా రాయడం జరిగింది. వారు ఇప్పుడు బిటెక్, ఎమ్‌బిబిఎస్ లాంటి ఉన్నత చదువులు చదవాలంటే ఫీజు రీ-యింబర్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉండటం లేదు. ఇలాంటి సమస్యలు వస్తున్న కారణంగా అటువంటి సమస్యల గురించి పరిశీలించమని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ జోగు రామన్న:–** అధ్యక్షా, స్పష్టంగా జీ.ఓ.124 ఇవ్వడం జరిగింది. అనాథలు అంటే వారు పుట్టిన దగ్గర నుండి అనాథలుగా ఉండి ఆశ్రమంలో చేరినప్పుడు సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతోంది. ఒకవేళ పిల్లలకు 8-10 సంవత్సరాలప్పుడు వారి తల్లిదండ్రులు చనిపోతే తల్లిదండ్రుల కులం ఏదైతే ఉంటుందో అదే కుల ధృవీకరణ పత్రం ఇవ్వమని వారు అప్లికేషన్ పంపడం జరుగుతోంది. పుట్టుకతోనే అనాథలు అయితే మాత్రం వారికి తప్పకుండా కుల దృవీకరణ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతోంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా జరుగుతుంటే అలాంటి అంశాలను కూడా పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** వారు అనాథాశ్రమంలోనే ఉన్నారు. వారికి ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు తప్ప కులం ఏమిటనేది రాయడానికి వీలు లేదు. ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు మాత్రం ప్రధాన ఉపాధ్యాయుడు రెండు, మూడు సార్లు వెరిఫై చేసుకొని సర్టిఫికెట్‌ను ఇవ్వడం జరుగుతోంది. ఆయన 'ఓసి' అని రాస్తే పిల్లలకు ఇబ్బంది కలుగుతోంది. కాబట్టి మీరు 'ప్రధానోపాధ్యాయుల సంతకం అవసరం లేదు' అనే విధంగా మీరు ఏప్రిల్‌లో ఇచ్చిన జీ.ఓ. ప్రకారం ఇస్తే సరిపోతుంది. కానీ తహశీల్దారు ఏమంటున్నాడంటే నాకు హైస్కూల్ హెడ్ మాస్టర్ యొక్క లేదా ఏదైనా ఇన్‌స్టిట్యూషన్ నుండి గానీ సర్టిఫికెట్ కావాలని అంటున్నాడు. ఆ సర్టిఫికెట్ ఇవ్వడంలో ప్రధాన ఉపాధ్యాయులు సంశయిస్తున్నారు. కాబట్టివారు పుట్టిన దగ్గర నుండి అనాథాశ్రమంలోనే ఉన్నప్పటికీ స్కూల్ సర్టిఫికెట్ అవసరం. వారికి స్కూల్ సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడే సంశయం వస్తోంది.

**శ్రీ జోగు రామన్న:–** అలాంటి కేసులను మా దగ్గరికి పంపిస్తే తప్పకుండా వాటిని పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను.

### రాష్ట్రంలో "ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన" అమలు

ప్రశ్న నెం.2176(22)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, టి. సంతోష్ కుమార్, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ జేస్తారా:

(అ) 2016–17 సంవత్సరంలో రాష్ట్రంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన క్రింద రోడ్లు వేయడంలో లక్ష్యాన్ని సాధించలేదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) తెలంగాణ రాష్ట్రంలో పిఎంజిఎస్‌పై పథకాన్ని అమలు చేయడంలో 2017–18 సంవత్సరానికి లక్ష్యాలను నీతి ఆయోగ్ తగ్గించిందన్న విషయం వాస్తవమేనా;

(ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):– (అ) లేదండీ.

(ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:** అధ్యక్షా, మంత్రిగారు అన్ని ప్రశ్నలకు కాదు అనే సమాధానం ఇచ్చారు. ఈనాడు రాష్ట్రంలో హైదరాబాదులోని రోడ్లు గాని లేదా ప్రైమ్‌మినిస్టర్ రోజ్‌గార్ యోజన పథకం క్రింద ఉన్న రోడ్లు, పంచాయితీ రహదారులు ఏ రోడ్లను చూసినా గాని రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉందన్న విషయం మనందరికీ తెలుసు. ప్రైమ్‌మినిస్టర్ రోజ్‌గార్ యోజన పథకం క్రింద వచ్చే నిధులలో మనం వెనుకబడి ఉన్నాం. Government of India క్రింద నిధులలో 55 శాతం కేవలం 5 రాష్ట్రాలకు మాత్రమే వచ్చాయి.

నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం ఝార్ఖండ్ 3000 కిలో మీటర్లు, రాజస్థాన్ 3000 కిలో మీటర్లు, ఛత్తీస్‌ఘడ్ 2,050 కిలో మీటర్లు, మహారాష్ట్ర 1900 కిలో మీటర్లు, ఆంధ్రప్రదేశ్ 1,300 కి.మీ. తెలంగాణ రాష్ట్రం 69 కి.మీ. రోడ్లు వేయడానికి మాత్రమే నిధులు వచ్చాయి. During the year 2016-17 Telangana got 154 packages covering 39 habitations with 69 kilometres with the estimate cost of Rs. 2500 crs అని చెబుతున్నారు. మనం ఎందుకు ప్రైమినిస్టర్ రోజ్‌గార్ యోజన పథకం క్రింద నిధులను తీసుకురాలేకపోయాం. రోడ్లను ఎప్పటిలోగా మెరుగుపరుస్తారు? కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాకపోయినా కనీసం రోడ్ల బాగు కొరకు రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిధులను కేటాయించి బాగుచేయిస్తారా? అని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి కృష్ణారావు:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత పరిస్థితులను గమనిస్తే జూన్ 2, 2014 నాటికి గతంలో నుండి ఇప్పటి వరకు దాదాపు రూ.1500 కోట్లలో రూ.700 కోట్ల పై చిలుకు పనులు పూర్తి చేసి ఇంకా రూ.216 కోట్ల పనులు జరుగుతున్నాయి. అంతే కాకుండా ఇతర రాష్ట్రాల వారికి నిధులు వస్తున్నాయి మన రాష్ట్రానికి రావడం లేదు అనే మాట వాస్తవం కాదు. 2017 - 18వ సంవత్సరంలో మొదటి విడతలో 37 రోడ్లకు గాను రూ.39 కోట్లు మంజూరు అయినాయి. అలాగే 154 బ్రిడ్జిలకు రూ.166 కోట్లు, మొత్తం రూ.205 కోట్లు మంజూరైనాయి. రెండో విడతలో 83 రోడ్లు, 6 బ్రిడ్జిలకు గాను మొత్తం రూ.120 కోట్లు అక్టోబర్ 6వ తేదీన Government of India క్లియరెన్స్ ఇచ్చింది. అక్టోబర్ 27, 2017 నాడు executive meeting జరిపి రూ.177 కోట్లతో 54 పనులకు నిధులు మంజూరు కావడం జరిగింది. మూడు మరియు నాలుగు విడతలలో కూడా రూ.184 కోట్లతో 107 పనులతో కేంద్రప్రభుత్వం నిధులు inprincipleగా ఇవ్వడానికి అంగీకరించింది. అదే విధంగా రూ. 1120 కోట్లతో 573 కి.మీ.కు inprinciple initial గా నిధుల మంజూరుకు అంగీకరించింది. డిపిఆర్ నివేదికను పంపమని అడిగితే దానిని తయారు చేసే పనిలో ఉన్నాము.

గతంలో సమైక్య రాష్ట్రంలో ఆనాడు కేంద్ర ప్రభుత్వం అడిగిన ప్రకారం ప్రపోజల్స్ సరిగ్గా పంపించని కారణంగా కేంద్ర ప్రభుత్వం నుండి 2002వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన రూ.796 కోట్లు రాలేదు. వాటి మీద కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేంద్ర ప్రభుత్వం నుండి కమిటీని రప్పించి దాని గురించి కూడా పాజిటివ్‌గా ఒక నివేదికను పంపించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి వచ్చే నిధుల విషయంలో గాని, మంజూరైన పనులు చేయించడంలో గాని ఎక్కడా కూడా విఫలం కాలేదని తెలియజేస్తున్నాను. గడచిన 20, 30 సంవత్సరాలలో చేయలేని పనులను ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ రావుగారు ఒక్క సంవత్సరంలోనే ఒక విధానం ప్రకారం పనులను చేయిస్తున్నారు. గ్రామ స్థాయి నుండి మండలానికి బిటీ రోడ్లు, మండలం నుండి జిల్లాకు డబుల్ రోడ్లు, జిల్లా నుండి రాష్ట్రానికి నాలుగు రోడ్ల లైన్లను వేసే విధంగా ఒక విధానాన్ని తీసుకువచ్చారు. ఒక్క పంచాయితీ రాజ్ రోడ్లకు దాదాపు రూ. 5,000 కోట్లను మంజూరు చేయడం జరిగింది. 70, 80 శాతం పనులు పూర్తి అయినాయి. రోడ్ల విషయంలో ఎవరూ కూడా పైరవీలు చేయకుండా అధికారుల చుట్టూ తిరగకుండా ముఖ్యమంత్రిగారు చాలా శ్రద్ధగా పనులను చేయిస్తున్నారు.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడున్నర సంవత్సరాలు పూర్తి అయినా ఇంకా గత ప్రభుత్వంలో ఉమ్మడి రాష్ట్రంలో డిపిఆర్ మంజూరు చేయలేదు, నిధులు రాలేదు అంటే ఇంకా ఎన్నాళ్లు ఈ మాటలు వినమంటారు? మేము చిన్నపిల్లలమా?

(డా. వల్లా రాజేశ్వర్ రెడ్డి నుండి అంతరాయం)

మిమ్మల్ని ప్రశ్న అడిగారా! మీ పేరు దానిలో లేనప్పుడు మీరు ఎలా జవాబు ఇస్తారు! మంత్రిగారిని ప్రశ్న అడిగితే వారే జవాబు చెబుతారు మిగిలిన వారు మధ్యలో లేచి అంతరాయం కలిగించకూడదు. మా శ్రీ దామోదర్ రెడ్డిగారిది పంచాయితీ రాజ్‌కు సంబంధించిన ప్రశ్న ఉంది. ఈ విధంగా మధ్యలో అంతరాయం కలిగిస్తే మేము ప్రశ్న అడిగే సమయం ఉండదు. దయచేసి మేము చెప్పేది ఏమంటే మంత్రిగారిని అడుగుతున్నాము వారు జవాబు ఇస్తారు. మిగిలిన వారు మధ్యలో అంతరాయం కలిగించవద్దు.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, Government is a continuous process అయినప్పుడు గత ప్రభుత్వాల హయాంలో మంజూరైన పనులు, వాటి తాలుకు ఫలితాలు, ఒకవేళ ఫలితాలు రాకపోతే కారణాలు ఏమిటనే విషయాలను చెప్పవలసి వస్తది. కాబట్టి గత ప్రభుత్వాల గురించి చెప్పవద్దు, మేము నోట్లో వేలు పెట్టుకొని కూర్చున్నామా అని మీరే అన్నారు. అది మంచి పద్ధతి కాదు. మీరు కూడా మంత్రిగా పని చేశారు. Government is a continuous process అయినప్పుడు ప్రస్తుతాన్ని గతంతో పోల్చుకొనే చెప్పవలసి

వస్తది. అది వినాలి మీరు. గతంలో పని చేయలేదు కాబట్టి ఇప్పుడు విమర్శించవద్దు అంటే సరైనది కాదు.

10.20 ఉ. **శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:** 2015-16లో ఒక్క రూపాయి కూడా నిధులు రాలేదని మాకు ఉన్న సమాచారం. రూ.2500కోట్లు రిలీజ్ అయినట్లు చెప్పారు. దానిలో ఎంతవరకు ఖర్చు చేసినారు? ఈ విషయం స్పెసిఫిక్‌గా చెప్పి, మిగిలిన అన్ని ప్యాకేజీలు పరిశీలనలో ఉన్నాయన్నారు.

نابینا تو صرف آنکھ چاہتا ہے کیوں کہ اندھے کو روشنی چاہئے، اس کو سڑک چاہئے۔ مگر یہاں تو پوری سڑکیں برباد ہو چکی ہیں۔ تھوڑی سی بارش کی وجہ سے کچھ تو اور بعض کسی اور وجہ سے ناکارہ ہو گئیں۔ میں آپ سے صرف ان کو بنانے خواہش کرتا ہوں۔

**శ్రీ జూపల్లి కృష్ణారావు:** అధ్యక్షా, ఏ సంవత్సరం ఎంత ఖర్చయింది అనే సమాచారం స్కీంవైజ్ చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అయినప్పటికీ వారు ఇంకా ఏమీ జరగలేదు అని చెబితే దానికి మనం ఏమీ చేయలేము. 2017-18లో కొత్తగా రూ.205కోట్లు, రూ.39కోట్లు, రూ.120కోట్లు మరియు రూ.177కోట్లు ఇవన్నీ సెకండ్ ఫేజ్ వరకు పనులు జరిగినాయి. గతంలో పెండింగ్‌లో ఉన్న పనులను కూడా పూర్తి చేస్తాము. పనులు పూర్తి కాబోతున్నాయి. అదనంగా మరొక రూ.1120కోట్ల పనులకు క్లియరెన్సు రావడం జరిగింది. డిపిఆర్‌లు సబ్మిట్ చేస్తున్నాము. వీటితోపాటుగా రోడ్ల గురించి పనులు ఏమీ జరగలేదని మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీ రాజ్ రోడ్లు కేవలం రెన్యువల్స్‌కే దాదాపు 15,055 కి.మీ. కొరకు రూ.2250కోట్లు మంజూరుచేయడం జరిగింది. అట్లాగే వైడెనింగ్ అండ్ అప్‌గ్రేడింగ్‌కి సంబంధించి 8344 కి.మీ. కొరకు రూ.3773కోట్లు మంజూరుచేయడం జరిగింది. ఇందులో 80శాతం పనులు చివరి దశలో ఉన్నాయి. మనకు నిధులు రాలేదని, పనులు జరగడం లేదని చెప్పడం కరెక్టు కాదు.

**మిస్టర్ ఛైర్మన్:–** ప్రశ్న నెం.2146 సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైనది.

## ఉస్మానియా విశ్వవిద్యాలయ భూములు ఇతర సంస్థలకు

ప్రశ్న నెం. 2250(24)

శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు, ఎం.ఎల్.సి:– గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి(విద్యాశాఖ)గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఉస్మానియా విశ్వవిద్యాలయం అధిక విస్తీర్ణంలో తమ భూములను అనేక ఇతర సంస్థలకు నామమాత్రపు ధరకు ఇచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్థిక అవసరాలను తీర్చడానికి గాను దాని ఆదాయాన్ని పెంచడానికి తీసుకున్న చర్యలేమిటి?

గౌరవ ఉప ముఖ్యమంత్రి (విద్యాశాఖ)(శ్రీ కడియం శ్రీహరి):– (అ) లేదండీ. వివిధ లీజు కాలపరిమితుల కోసం, చాలా కాలం క్రితం నిర్ణయించినట్టి నామమాత్రపు లీజు మొత్తంతో 187.517 ఎకరాల విస్తీర్ణాన్ని మాత్రమే ప్రధానంగా ప్రభుత్వానికి/పాక్షిక ప్రభుత్వ సంస్థలకు లీజుకు ఇవ్వడమయింది.

(ఆ) వివరాలను అనుబంధ రూపంలో సభా సమక్షంలో ఉంచడమయింది.

**ANNEXURE TO LCQ No.2250 (Starred)**

**OSMANIA UNIVERSITY**

Details of OU Lands leased:

| S.No. | Name of the Institution/ Organization | Date & Period of Lease | Extent. (in Acres) | Lease / Rent Amount |
|---|---|---|---|---|
| 1. | National Institute of Nutrition (Central Govt. Institute) | 22-9-51 / 99 years | 32.50 | Rs.1/- per acre per annum |
| 2. | State Archives (State Govt. Department) | 20-10-57 / 99 years | 5.00 | -do- |
| 3. | Central Institute of English & Foreign Languages | 8-8-57 / 99 years | 30.00 | -do- |
| 4. | Dairatul Marif (State Govt.) | 21-1-1960 / 99 years | 2.00 | -do- |
| 5. | Telugu BashaSamithi (under Telugu University) | 21-2-61 / 99 years | 1.50 | -do- |
| 6. | Sanskrit Academy (State & Central Govt. funded) | 6-7-1963 / 99 years | 1.10 | -do- |
| 7 | Institute of Public Enterprises (State Govt. represented in the Board of Governors) | 18-7-66 / 99 years | 5.00 | -do- |
| 8 | Hyderabad Public School (State Govt. represented in the Board of Governors) | 21-4-73 / 99 years | 40.00 | -do- |
| 9. | Advanced Training Institute (Central Govt. Undertaking) | 23-9-74 / 49 years | 20.00 | -do- |
| 10. | Forensic Laboratory (Central Govt. Undertaking) | 12-1-1977/99 years | 23.62 | -do- |
| 11. | Police Station (one acre for PS and one acre for residential quarters) | 10-12-81 / 66 years | 2.00 | -do- |
| 12. | Homeopathy College (State Govt.) | 29-1-81 / 49 years | 5.00 | Rs.1/- per acre per annum |

| | | | |
|---|---|---|---|
| 13. Institute of Electronics & Communications Engs. Central Govt. recognised Professional Organisation) | 20-7-82 / 33 years | 1.00 | Lease ended in 2015. Renewal of lease under process. |
| 14. Sri Satya Sai School (Charitable Trust) | 9-1-1984 / 66 years | 5.00 | Rs.5,00,000/- onetime payment |
| 15. Post Office | 24-11-87 / 66 years | 0.83 | Rs.4 lakhs onetime payment |
| 16. Oriental Manuscripts Library (State Government) | 28-11-1990 /49 years | 0.50 | Rs.100/- per annum |
| 17. University Filling Station (Bharat Petroleum Ltd.) | 24-7-1998 / 25 years | 0.917 | Rs.20,000/- per month with escalation @ 10% every 3 years |
| 18. Andhra Mahila Sabha (Affiliated College) | 1-2-2003 / 29 years | 3.02 | Rs.1,39,000/-per annum with escalation of 3% per annum |
| 19. Surabarathi Samithi (Organization to popularize Sanskrit in association with the OU Sanskrit Dept.) | 23-2-2003 /30 years | 0.12 | Rs.100/- per annum |
| 20. TSCPDCL | 8-12-2010/5 years | 0.21 | Rs.17,50,000 per Annum. Lease ended in 2015. Renewal of lease under process. |
| 21. Centre for Economic & Social Studies, Begumpet (CESS) (State and Central Govt. funded) | 1-10-2014/ 33 years (Renewed Lease in 2014) | 5.00 | Rs.10,000/- per acre-per annum |
| 22. TS TRANSCO | 15-4-2015 /5 years | 0.62 | Rs.59,80,000/- per annum. |
| 23. Indian Oil Corporation | 6-6-2016/5 years | 0.08 | Rs.1,05,793/- per month |
| 24. HMWS & SB (State Govt. undertaking) | 11.10.2017/10 years | 2.50 | Rs. 10,000/- per acre |
| | Total :- | Ac. 187.517 | |

(ఇ) ఎప్పటికప్పుడు సవరించిన విధంగా 14.9.2012వ తేదీగల రెవెన్యూ (అసైన్-1) శాఖ, జి.ఓ. ఎం.ఎస్. నెం.571లో నిర్దిష్టపరిచిన ప్రభుత్వ నిబంధనలను ఉస్మానియా విశ్వవిద్యాలయం అనుసయించింది. ఆ ప్రకారంగా ఇదివరకటి లీజు ఇటీవలే ముగిసినందున, అట్టి సంస్థలకు సంబంధించి చెప్పుకోదగ్గ ఎక్కువ రేట్లకు లీజు మొత్తాలను నిర్ణయించడమయింది.

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్‌రావు (స్థానిక సంస్థలు – హైదరాబాద్):–** అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీ ప్రపంచంలోనే మంచి పేరుగాంచిన యూనివర్శిటీ. మంత్రిగారి సమాధానంలో ఎన్ని ఎకరాలు లీజ్‌కి ఇచ్చినారు అంటే 187.517 ఎకరాలు అని చెప్పారు. ఇందులో ఆశ్చర్యకరమైన సంగతి ఏమిటంటే అవుటాఫ్ 187.517 ఎకరాలలో 181 ఎకరాల భూమి, సంవత్సరానికి కేవలం ఒక్క రూపాయికే లీజ్‌కి ఇవ్వడం జరిగింది. దీనిలో కూడా వ్యత్యాసాలు ఉన్నాయి. కొన్నిచోట్ల పెట్రోల్ బంకులున్నాయి, కొన్నిచోట్ల ట్రాన్స్‌కో ఆఫీసుంది. ఇందులో పాఠశాలలు, కాలేజీలు కూడా ఉన్నాయి. లీజు ధర అందరికి ఒకే విధంగా లేదు. కొందరికేమో సంవత్సరానికి ఒక్క రూపాయి చొప్పున, మరికొందరికి రూ.40చొప్పున, ఇంకొకరికి రూ.50లక్షల చొప్పున వసూలు చేస్తున్నారు. ఈ వ్యత్యాసమెందుకు ఉందని నేను తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ప్రజలకు ఉపయోగపడే ట్రాన్స్‌కో ఆఫీసుకి ఒక ఎకరం కంటే తక్కువ భూమిని ఇచ్చారు. వారి నుండి రూ.59లక్షల 80వేల రూపాయలు, సంవత్సరానికి, వసూలు చేస్తున్నారు. రామంతపూర్ పబ్లిక్ స్కూల్‌కి 40ఎకరాల భూమిని ఎకరానికి రూపాయి చొప్పున కేటాయించారు. వారు ప్రజల దగ్గర నుండి డబ్బు దండిగా వసూలు చేస్తున్నారు. ఇది ఎక్కడి అన్యాయం అధ్యక్షా? దీనిని ఉస్మానియా యూనివర్శిటి వారు ఏ విధంగా ఆమోదించారు? రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసినప్పటికీ కూడా, యూనివర్శిటీ ఈ రోజు ఆర్థికపరంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నది.

ఇది కాకుండా మరొక సమస్య భూకబ్జాదారుల నుండి ఎదురవుతున్నది. డిడి కాలనీ సమీపంలో 8-10 ఎకరాల భూమి ఉంది. దానిని ఒక హౌజింగ్ సొసైటీ వారు ఇప్పటికి మూడుసార్లు కబ్జా చేయడానికి ప్రయత్నించారు. దానిని అడ్డుకున్నది పోలీసులు కాదు. అక్కడ ఉండే యువకులు వారి ప్రయత్నాలను అడ్డుకున్నారు. నిరోధించారు. వారే ఆ భూమిని కాపాడడం జరిగింది. మరొక అంశం ఏమిటంటే

యూనివర్శిటీలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ లేకపోవడం వలన వారు నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. కాబట్టి దానిని ఎప్పటిలోగా వేస్తారని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే లీజ్ ఎమౌంట్ ని రివైజ్ చేయడానికి ఏమైనా అవకాశం ఉన్నదా? ఎకరానికి ఒక్క రూపాయి ఏమిటి అధ్యక్షా? దాని విలువ వందల, వేల కోట్లు ఉంటుంది. Self-sufficient Organisationsకి తక్కువ ధరకు ఇచ్చినారు. Institute of Public Enterprises వాళ్లు వేరే చోట ముప్పై ఎకరాలు కొనుక్కున్నారు. అయినా కూడా వారు ఇక్కడి స్థలాన్ని ఖాళీ చేయడం లేదు. యూనివర్శిటీ క్యాంపస్ లో కొన్ని ప్రైవేటు వ్యక్తుల ఇళ్లు ఉన్నాయి. వారికి స్లమ్ ఏరియాలో పట్టాలు కూడా ఇచ్చాము. వారు పట్టాలు తీసుకున్నప్పటికి కూడా, ఇక్కడ ఖాళీ చేయడం లేదు. యూనివర్శిటీ వాళ్లకు చాలా ఇబ్బంది అవుతున్నది. కాబట్టి ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని, లీజ్ అమౌంట్ ని రివైజ్ చేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ ఎన్. రామచంద్రరావు (పట్టభద్రుల నియోజకవర్గం - మహబూబ్ నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):-** అధ్యక్షా, యూనివర్శిటీ ల్యాండ్ విషయంలో గతంలో కూడా అనేకసార్లు చర్చించడం జరిగింది. అక్కడ చాలా ఎంక్రోచ్ మెంట్లు జరిగాయి. భూమిని కాపాడుకోవలసిన అవసరం ఉంది. ఆక్రమణలను తొలగించే ప్రయత్నం చేస్తున్నారా? ఏ విధంగా ఆ భూమిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు?

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, మొత్తం 24 గవర్నమెంటు మరియు సెమీ గవర్నమెంట్ సంస్థలకు 187.51 ఎకరాల భూమిని లీజుకు ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వాల కాలంలో ఈ రకంగా లీజుకి ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత నాలుగు సంస్థలు లీజ్ రెన్యువల్ కొరకు వచ్చాయి. అందులో సెస్, ట్రాన్స్ కో, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మరియు హెచ్ఎండబ్ల్యుఎస్ ఉన్నాయి. ఈ నాలుగింటికి రెవెన్యూ డిపార్టుమెంట్ జీఓ ప్రకారం లీజ్ రేట్లను పెంచడం జరిగింది. మిగిలిన వారికి ఇచ్చిన భూముల లీజ్ పీరియడ్ ఇంకా ముగిసిపోలేదు. పేటికైతే గడువు ముగిసిందో వాటికి GO Ms.No.571 ప్రకారం లీజు రేట్లను పెంచడం జరిగింది. అందులో భాగంగానే సెస్ కి సంవత్సరానికి రూ.10వేల చొప్పున ఐదు సంవత్సరాలకు రూ.50,000 వసూలు చేశాము. అలాగే ట్రాన్స్ కోకి 0.62ఎకరాలు ఇచ్చాము. వారి దగ్గర నుంచి రూ.59లక్షలు వసూలు చేశాము. అలాగే ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారికి 8 గుంటల స్థలం ఇచ్చాము. వారి దగ్గర నుండి రూ.1లక్ష వసూలు చేశాము. హెచ్ఎండబ్ల్యుఎస్ కు రెండున్నర ఎకరాలు ఇచ్చాము. వారి దగ్గర నుండి సంవత్సరానికి రూ.10వేల చొప్పున వసూలు చేస్తున్నాము. అంటే రెన్యువల్ కొరకు వచ్చినవారి దగ్గర నుండి రివైజ్డ్ రేట్లు వసూలు చేస్తున్నాము. వారికి GO No.571 వర్తింపజేస్తున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించిన భూములు 1627ఎకరాలు. అందులో 187.517 ఎకరాలు లీజుకి ఇచ్చారు. 35.82ఎకరాలు గతంలోనే hut-dwellers rehabilitation కొరకు మంజూరు చేశారు. అందులో వాళ్లు ఇళ్లు కట్టుకున్నారు. అంతేకాకుండా మరొక 32.5ఎకరాలు వివిధ ప్రభుత్వ సంస్థలకు alienate చేశారు. ఈ మూడు కేటగిరీలు కలిపి 255.08ఎకరాలు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఏదైతే 56ఎకరాలు ఆక్రమణ చేయడానికి ప్రయత్నించారో, దాని గురించి సుప్రీం కోర్టులో కేసు పెండింగ్ లో ఉంది. ప్రస్తుతం ఈ 56ఎకరాలు కూడా ఉస్మానియా యూనివర్శిటీ అధీనంలోనే ఉన్నది. దాని చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టి, దానిని రక్షిస్తున్నాము. సుప్రీం కోర్టులో మన వాదనలు వినిపిస్తున్నాము. మరొక 24ఎకరాలలో unauthorized dwellers ఉన్నారు. వాటిని camps అని పిలుస్తాము. వాటిలో గుడిసెలు వేసుకుని వారు ఉంటున్నారు. యూనివర్శిటీలో భవనాల నిర్మాణం జరుగుతున్నప్పుడు, కూలీలు అలా గుడిసెలు వేసుకుని ఉంటుంటారు. వారందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించే విషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. 56ఎకరాలను ప్రొటెక్టు చేసే విషయంలోగాని, 24ఎకరాల్లో ఉన్న unauthorized dwellersకు ప్రత్యామ్నాయంగా డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టించాలనే ఆలోచన చేస్తూ, విశ్వ విద్యాలయ భూములను కాపాడాలనే పట్టుదలతో తెలంగాణ ప్రభుత్వం ఉన్నది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఎవరికీ alienate చేయడం గాని, అదనంగా అక్కడకు వచ్చి, encroachment చేసే అవకాశం ఇవ్వడం గాని లేదా ఇతరులకు భూమిని బదలాయించడం గాని తెలంగాణ ప్రభుత్వం చేయలేదని మనవి చేస్తున్నాను.

**శ్రీ ఎం.ఎస్. ప్రభాకర్ రావు:-** అధ్యక్షా, ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ కార్యాలయాల దగ్గర నుండి ఎక్కువ లీజు వసూలు చేయడమేమిటి? వీళ్ల దగ్గర తీసుకునే లీజు

మొత్తాన్ని అయినా తగ్గించండి, లేదా ప్రైవేటు సంస్థల లీజు మొత్తాన్ని పెంచండి. అసలు ఈ వ్యత్యాసమెందుకు?

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, వారు చెప్పినట్లు గతంలో నామమాత్రంగా ఒక రూపాయి లీజుకి ఇచ్చిన మాట వాస్తవం. కాని 2012వ సంవత్సరంలో GO 571 వచ్చిన తరువాత, రెన్యువల్స్ కొరకు వచ్చేవారి దగ్గర నుండి పెంచిన లీజు ప్రకారం వసూలు చేస్తున్నాము. ఇంతకుముందు లీజుకి ఇచ్చిన వారికి కూడా పెంచే అవకాశం ఉంటే, దానిని కూడా పరిశీలించి, చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

**డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:-** అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీకి హబ్సిగుడాకి మధ్యన 7,8 క్యాంపులు ఉన్నాయి. ఆ క్యాంపుల్లో అనేకమందికి రేషన్‌కార్డులున్నాయి, ఓటర్ గుర్తింపు కార్డులున్నాయి. వారికి వేరే చోట్ల ఇళ్ల స్థలాలు వంటి సౌకర్యాలు కల్పించడం కూడా జరిగింది. అయినా వారు అక్కడ నుండి ఖాళీ చేయలేదు. యూనివర్శిటీకి పెద్ద సమస్యగా మారారు. వారిని అక్కడ నుండి తప్పించే మార్గం ఏదైనా ఉన్నదా?

**శ్రీ కడియం శ్రీహరి:-** గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను తప్పకుండా పరిశీలిస్తామని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను. అనేకసార్లు ఈ ప్రయత్నం జరిగింది. కాకపోతే అక్కడ ఉన్నవాళ్లంతా పేదవాళ్లు. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. యూనివర్శిటీ అధికారులతో మాట్లాడి, ఏ రకంగా ఆ భూములను కాపాడడానికి అవకాశముంటుందో, ఆ రకంగా అన్ని చర్యలను తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:-** ప్రశ్న నెం.2140 మరియు ప్రశ్న నెం.2288 ఈ రెండు ప్రశ్నలను కలిపి, ఒకేసారి తీసుకుందాము. ఈ రెండిటికి సంబంధించిన శాఖామాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వర రావుగారిని ఈ రెండిటికీ కలిపి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

**నిజామాబాద్‌లో కలక్టరేట్ భవన నిర్మాణం**

ప్రశ్న నెం.2140(25)

డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన రోడ్లు & భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) నిజామాబాద్‌లో కొత్త కలెక్టరేటు భవనాన్ని నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయితే, కలెక్టరేటు భవనానికి మంజూరు చేసిన వివరాలు, ప్రతిపాదించిన అంచనా వివరాలు ఏమిటి;

(ఇ) ఎప్పటిలోగా భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తారు?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):- (అ) అవునండీ.

(ఆ) నిజామాబాద్‌లో సమగ్ర జిల్లా కార్యాలయాల సముదాయాల నిర్మాణానికి రూ.30.88కోట్ల అంచనాకి సాంకేతిక ఆమోదాన్ని మంజూరు చేయడమయింది.

(ఇ) 2018 అక్టోబరు నాటికి నిర్మాణ పనులు పూర్తి అవుతాయి.

**డా. ఆర్. భూపతి రెడ్డి (స్థానిక సంస్థలు - నిజామాబాద్):-** అధ్యక్షా, ముందుగా నేను ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రిగారు మా పాత నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీసు శిథిలావస్థలో ఉందని చెప్పగానే, రూ.30కోట్లు మంజూరు చేశారు. ఇక్కడ నేను చెప్పదలుచుకున్న విషయం ఏమిటంటే ఎక్కడైతే కొత్త భవనానికి ఇనాగ్యురేషన్ జరిగిందో అది పల్లపు ప్రాంతంలో ఉంది. బస్‌స్టాండుకిగాని, రైల్వే స్టేషన్‌కిగాని ఐదు కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడ ఓ పక్కకు మురికి కాలువ కూడా ఉంది. అక్కడ సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు కూడా ఉంది. చుట్టూ వందల రైస్‌మిల్స్ ఉన్నాయి. Highly polluted area అది. తమరి ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే అది కరెక్టు ప్లేస్ కాదు. చాలా చెడు వాసన వస్తుంటుంది. పెద్ద వర్షం వచ్చిందంటే మొత్తం మునిగిపోతుంది. రోడ్డు మీద నుంచి నీళ్లు పారతాయి. అలాంటిచోట ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయం కడితే, అందరూ రోగాల బారిన పడే అవకాశం ఉంటుంది. దీనిని మంచి లొకాలిటీకి మార్చే అవకాశం ఉంటే పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

**శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్):-** అధ్యక్షా, మంత్రిగారు సంపూర్ణంగా, సంతృప్తిగా సమాధానం చెప్పినందుకు వారికి నా కృతజ్ఞతలు.

**శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానిక సంస్థలు - ఖమ్మం):-** అధ్యక్షా, ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ ఆఫీసుల నిర్మాణం అన్ని జిల్లాలలో చేపట్టాలని నిర్ణయించినందుకు ప్రభుత్వానికి, మంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మాకు ఇచ్చిన 15 జిల్లాల జాబితాలో మా ఖమ్మం జిల్లాగాని లేదా భద్రాద్రి కొత్తగూడెంకు గాని శాంక్షన్ అయినట్లు లేదు. కాబట్టి

మా జిల్లాకు శాంక్షన్ ఆర్డరు పెండింగ్‌లో ఉంచారా? అలా అయిన పక్షంలో ఎప్పుడు ఇస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

### నూతన కలెక్టరేట్ భవనాల నిర్మాణం

ప్రశ్న నెం.2288(28)

శ్రీ కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) కొత్తగా ఏర్పడిన జిల్లాలలో కలెక్టరేటు భవనాలను నిర్మించాలని ప్రతిపాదించడమయిందా;

(ఆ) అయితే, ఇందుకోసం కేటాయించిన నిధుల వివరాలేమిటి;

(ఇ) కలెక్టరేటు భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొత్త జిల్లాల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):- (అ) అవునండీ.

(ఆ)కొత్తగా ఏర్పడిన జిల్లాలలో 21 సమీకృత జిల్లా కార్యాలయ కాంప్లెక్సుల భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.666.40 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది.

(ఇ) కొత్తగా ఏర్పడిన ఈ క్రింది 15 జిల్లాల కోసం శంకుస్థాపన చేయడమయింది.

1. సిద్ధిపేట, 2. కామారెడ్డి, 3. మేడ్చల్, 4. వికారాబాద్, 5. జనగాం 6. యాదాద్రి-భువనగిరి, 7.రాజన్న-సిరిసిల్ల, 8.సూర్యాపేట, 9. నాగర్‌కర్నూల్, 10.పెద్దపల్లి, 11.వనపర్తి, 12.జగిత్యాల 13. గద్వాల-జోగులాంబ, 14. కుమరంభీం-ఆసిఫాబాద్ మరియు 15. జయశంకర్-భూపాలపల్లి.

10.40 ఉ. **శ్రీ యన్. రామచంద్ర రావు:-** అధ్యక్షా, నిర్మల్‌లో జిల్లా కలెక్టరేట్ ఎక్కడో ఊరికి చివర గట్టు మీద కట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఊర్లోనే ప్రభుత్వ స్థలం లభ్యంగా ఉంది. చాలా మంది ప్రజలు డిమాండు చేస్తున్నారు కాబట్టి ఊర్లోనే ప్రభుత్వ స్థలంలో జిల్లా కలెక్టరేట్ కడితే బాగుంటుందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (శాసనసభ నియోజకవర్గం):-** అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ఖమ్మం జిల్లా నుంచి రెప్రజెంట్ చేస్తున్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ షిఫ్టింగ్ ఆలోచన ఉందా? తొమ్మిది కిలోమీటర్ల అవతల వి.వెంకటాయపాలెం దగ్గర కలెక్టరేట్ ఏర్పాటు చేస్తున్నామని ఇటీవల కలెక్టర్‌గారు చెప్పడం జరిగింది. ఖమ్మం పరిరక్షణ సమితి పేరుతో ప్రజా బ్యాలెట్ జరిగింది. కలెక్టరేట్‌ను షిఫ్ట్ చేయవద్దని కోరుతూ అఖిలపక్షాలు ఆమరణ నిరాహార దీక్ష చేశాయి. ఇప్పుడున్న కలెక్టరేట్ బస్టాండ్‌కి, రైల్వే స్టేషన్‌కి దగ్గరగా ఉంది. నాలుగైదు ఎకరాలలో ఉంది, వంద సంవత్సరాలకు ప్లాన్ చేయబడింది. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేటును మోడ్రన్ టెక్నాలజీతో కట్టవచ్చు, అన్ని రకాలుగా సదుపాయాలు ఏర్పాటు చేయవచ్చు. ఒకవేళ తప్పదు, మార్చాలనుకుంటే, యన్‌యస్‌పి క్వార్టర్స్ ఏరియాలో కబ్జాకు గురికాబడ్డ ల్యాండును కలుపుకుంటే మొత్తం 20 ఎకరాలుంది, అక్కడ కట్టవచ్చు. ఇప్పుడు మీరు సెలెక్ట్ చేసినటువంటి వి.వెంకటాయపాలెంలో భూమికి సంబంధించి అది తమ పొలమని ఆల్‌రెడీ నలుగురు రైతులు అబ్జక్షన్ చేశారు. దయచేసి గౌరవ మంత్రిగారు ఈ విషయంపై స్పష్టత ఇస్తారని ఆశిస్తున్నాను. ఎందుకంటే కలెక్టరేట్ షిఫ్టింగ్ ఇష్యూపై ఆల్‌రెడీ ఖమ్మంలో ఎజిటేషన్ జరుగుతోంది.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:-** అధ్యక్షా, డాక్టర్ భూపతి రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతున్నాను. అన్ని జిల్లాలకు నిజ నిర్ధారణ కమిటీలను పంపించాం. ఏ స్థలాలైతే అనుకూలంగా ఉంటాయో వాటిని సెలెక్ట్ చేయడం జరుగుతుంది. అక్కడ ఉండే ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీల ఆమోదంతో జిల్లా ప్రజలకు శాశ్వత సౌకర్యం ఉండేలా చేస్తున్నాం. ఆ జిల్లాలో ఉండే అన్ని నియోజకవర్గాల ప్రజలకు అందుబాటులో ఉండాలి, ప్రభుత్వ భూమి ఉండాలి, అవసరమైతే ప్రైవేటు ల్యాండును సేకరించమని చెప్పాం. సంబంధిత జిల్లా ప్రజా ప్రతినిధులు సూచించిన మేరకు జిల్లా కలెక్టరేట్ల ఏర్పాటుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. భూపతిరెడ్డి గారు మాట్లాడుతూ, ప్రస్తుతం ఎంపిక చేసిన స్థలం low lying area అని, ప్రక్కన డ్రెయిన్ ఉందని చెబుతున్నారు. మళ్లీ ఆ విషయంపై ఒకసారి పరిశీలన చేయించి తగు నిర్ణయం తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు రామచంద్రరావు గారు మాట్లాడుతూ, నిర్మల్‌లో గట్టు మీద కలెక్టరేటు కడుతున్నారని చెప్పారు. అది కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చింది. అందుకే మొన్న శంఖుస్థాపన చేయలేదు. మళ్లీ ప్రత్యామ్నాయ స్థలం కోసం చూడమని చెప్పాం. గౌరవ సభ్యులు లక్ష్మీనారాయణ గారు కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల గురించి అడిగారు. దానికి సంబంధించి స్థల సేకరణ పూర్తి కాలేదు. స్థల నిర్ధారణ పూర్తి

కాలేదు. రెండు స్థలాలు కూడా పరిశీలనలో ఉన్నాయి. తప్పకుండా ప్రజలకు ఆమోదయోగ్యమైన, శాశ్వతంగా ఉండేలా, మనం ఉన్నా లేకపోయినా, జిల్లా కలెక్టరేట్లు సరైన స్థలంలోనే ఏర్పాటు చేయబడ్డాయని రాబోయే తరాలు అనుకునే విధంగా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందే తప్ప, ఎవరి కోసమో, ఎవరి లాభం కోసమో, ఎవరి సొంతం కోసమో ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకోదని గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:-** ప్రజల్లో ఉన్న అపోహలు మాత్రమే చెబుతున్నాను. అక్కడ కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యవహారం కోసం sinistering design జరుగుతోందనే ఒక ఆరోపణ ఉంది. గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను, మీ లెవెల్‌లోనే అఖిలపక్షాన్ని పిలవండి. ఇప్పుడే మీరన్నట్లుగా అందరినీ సంప్రదించి నిర్ణయం తీసుకోండి. అక్కడ నేను రెండు జిల్లాలకు లెజిస్లేటర్‌గా ఉన్నాను,ఇంత వరకు పిలవలేదు. అన్ని పార్టీల వాళ్లను పిలవండి, పిలిచి సంప్రదించి మెజారిటీ ఒపీనియన్ ఏది ఉంటే అది గౌరవించండి. సూచనలు తీసుకోండి, గౌరవప్రదంగా చేయండి. మీరన్నట్లు వచ్చే తరాల వాళ్లు గుర్తుంచుకునే విధంగా చేయండి. Definitely, we will welcome it. But one sided గా బుల్డోజ్ చేయకుండా మీ డెసిషన్ ఉండాలి. అఖిలపక్షాన్ని పిలవాలని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:** అధ్యక్షా, గౌరవ సభ్యుల సూచనలను పాటించడం జరుగుతుంది.

## ఎన్.ఆర్.ఇ.జి.పి. క్రింద వ్యవసాయ పనులు

ప్రశ్న నెం.2385 (27)

శ్రీ ఉల్లోల్ల గంగాధర్ గౌడ్, ఎంఎల్‌సి:- గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో ఎన్ఆర్ఇజిపి క్రింద చేపట్టిన పనులు, నమోదైన వర్కర్ల జిల్లావారీ వివరాలు ఏమిటి;

(ఆ) ఈ కార్యక్రమం క్రింద వ్యవసాయానికి సంబంధించిన పనులను కూడా చేపట్టే ప్రతిపాదన ఏదైనా ఉందా;

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):- (అ) వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది

శాసన పరిషత్తు ప్రశ్న నెం. 2385 (ఎస్) సమాధానం (ఎ)కి అనుబంధం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమం (ఎన్ఆర్ఇజిపి) క్రింద చేపట్టిన పనులు, నమోదైన వర్కర్ల జిల్లా వారీ వివరాలు

| వరుస సంఖ్య | జిల్లా | చేపట్టిన పనుల మొత్తం సంఖ్య | నమోదైన వర్కర్ల మొత్తం సంఖ్య |
|---|---|---|---|
| 1 | ఆదిలాబాద్ | 33914 | 318764 |
| 2 | భద్రాద్రి కొత్తగూడెం | 28317 | 452043 |
| 3 | జగిత్యాల | 29421 | 271922 |
| 4 | జనగాం | 23380 | 299365 |
| 5 | జయశంకర్ భూపాలపల్లి | 15013 | 475627 |
| 6 | జోగులాంబ గద్వాల్ | 17196 | 340651 |
| 7 | కామారెడ్డి | 56370 | 514019 |
| 8 | కరీంనగర్ | 18005 | 326901 |
| 9 | ఖమ్మం | 32618 | 645811 |
| 10 | కొమరం భీం (ఆసిఫాబాద్) | 25082 | 252356 |
| 11 | మహబూబాబాద్ | 35620 | 486022 |
| 12 | మహబూబ్‌నగర్ | 44151 | 535013 |
| 13 | మంచిర్యాల | 23360 | 253200 |
| 14 | మెదక్ | 24553 | 403934 |
| 15 | మేడ్చల్ | 1127 | 18458 |
| 16 | నాగర్‌కర్నూల్ | 35243 | 371045 |
| 17 | నల్గొండ | 68898 | 854978 |
| 18 | నిర్మల్ | 22903 | 321548 |
| 19 | నిజామాబాద్ | 49495 | 534336 |
| 20 | పెద్దపల్లి | 14793 | 253726 |
| 21 | రాజన్న సిరిసిల్ల | 12070 | 200269 |
| 22 | రంగారెడ్డి | 22631 | 294452 |
| 23 | సంగారెడ్డి | 23182 | 453655 |
| 24 | సిద్ధిపేట | 36537 | 420865 |
| 25 | సూర్యాపేట | 36580 | 638799 |
| 26 | వికారాబాద్ | 39515 | 424892 |
| 27 | వనపర్తి | 25691 | 313845 |
| 28 | వరంగల్ (పట్టణ) | 7934 | 103873 |
| 29 | వరంగల్ (గ్రామీణ) | 44366 | 357155 |
| 30 | యాదాద్రి భువనగిరి | 24903 | 329423 |
| | మొత్తం | 872870 | 11466947 |

(ఆ) లేదండీ

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

**శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజకవర్గం):–** అధ్యక్షా, ఉపాధి హామీ పథకం అమలులో మన తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఉంది. 1.15కోట్ల మంది కూలీలకు మన రాష్ట్రం ఉపాధి కల్పిస్తోంది. గతంలో చాలాసార్లు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ ఉపాధి హామీని వ్యవసాయానికి అనుబంధంగా తీసుకుంటే రైతులకు మేలు జరుగుతుందని మనం మాట్లాడుకున్నాం. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేస్తే రైతులకు సకాలంలో సహాయం లభించడంతో బాటు కూలీలకు కూడా ఉపాధి దొరుకుతుంది కాబట్టి అట్టి అవకాశాన్ని ప్రభుత్వం తప్పకుండా ఆలోచించాలి. ఆవిధంగా చేస్తే కూలీలకు 50శాతం పేమెంటును రైతుల ద్వారా, మరో 50శాతం పథకం క్రింద చెల్లించవచ్చు. రైతుకు కూడా ఉపశమనం లభిస్తుందని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. కూలీలు దొరకక ఈరోజు రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఫార్మ్ మెకనైజేషన్ ద్వారా కొంత వెసులుబాటు కలిగినా అవసరమైనప్పుడు కూలీలు దొరకక రైతులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయం గురించి ఆలోచించాలి. అవసరమనుకుంటే శాసన మండలి ద్వారా, శాసన సభ ద్వారా ఒక తీర్మానం ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే బాగుంటుంది. ప్రభుత్వం ఈ విషయంపై ఆలోచన చేస్తే బాగుంటుందని మీద్వారా కోరుతున్నాను.

**శ్రీ జూపల్లి కృష్ణారావు:–** అధ్యక్షా, ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వ పరిధిలోనిది. ఈ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలన్నది కేంద్ర ప్రభుత్వం చేయవలసిన అంశం. వాస్తవంగా గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ పథకాన్ని వ్యవసాయానికి సంబంధించి నాట్లు, కలుపులు, కోతలకు అనుసంధానం చేస్తే బాగుంటుంది. కానీ అది కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిన నిర్ణయం. గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రభుత్వం తరఫున చాలా సందర్భాలలో ఈ అంశం గురించి కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రితో చెప్పడం జరిగింది. రాతపూర్వకంగా రిప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. ఆ నిర్ణయం ఇంకా రాలేదు. మన తెలంగాణ రాష్ట్రమే కాదు, యావత్ దేశంలోని రాష్ట్రాలన్నీ కోరుతున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిన నిర్ణయం. అయితే డైరెక్టుగా ఈ కార్యక్రమాలే కాకుండా వ్యవసాయానికి సంబంధించి బంజరు, సన్నకారు, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ రైతుల భూములు కావచ్చు, ఫార్మ్ పాండ్స్, చెరువుల అభివృద్ధి, ఫీడర్ ఛానల్స్, పెర్కోలేషన్ ట్యాంక్స్ పనులను వ్యవసాయ శాఖ తరఫున చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉపాధి హామీకి సంబంధించి పెద్ద ఎత్తున కూలీలకు పని కల్పించే ఏర్పాటు చేస్తూ, గతంలో కంటె అత్యధిక పని దినాలు కల్పిస్తున్నాం. కూలీలు బాగు పడడం, రైతుల పొలాలు బాగు పడడం, వివిధ రంగాలలో ఈ కార్యక్రమాలు చేపడుతున్నాం. గడచిన సంవత్సరం కేంద్ర ప్రభుతం 8కోట్ల పని దినాలు ఇస్తే, ఈ సంవత్సరం అంటే 2017–18కి సంబంధించి ఇప్పటికే 9.5కోట్ల పని దినాలు పూర్తి చేయడం జరిగింది. రూ.1404కోట్లు ఇప్పటికే ఖర్చు చేయడం జరిగింది. గత సంవత్సరం మొత్తం ఫైనాన్షియల్ ఇయర్‌లో రూ.1423కోట్లు ఖర్చు చేస్తే ఈ సంవత్సరం ఇప్పటికే 1404కోట్లు ఖర్చు చేయడం జరిగింది. తప్పకుండా కూలీలను ఆదుకునే కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. మెటీరియల్ కాంపోనెంట్‌ను పూర్తిగా వినియోగించుకునే కార్యక్రమం చేపడుతాం. గౌరవ సభ్యులు సూచించినట్లుగా, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసేలా మా ప్రయత్నం కొనసాగుతుంది.

### జిహెచ్‌యంసి పరిధిలోని పెట్రోలు బంకుల్లో ప్రజా మరుగుదొడ్లు

ప్రశ్న నెం. 2349(29)

డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంఎల్‌సి:– గౌరవనీయులైన సమాచార, సాంకేతిక, మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) జిహెచ్‌యంసి పరిధిలో పెట్రోలు బంకులలో పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం వాస్తమేనా;

(ఆ) అయితే ఆ వివరాలేమిటి;

(ఇ) ఎప్పటిలోగా పబ్లిక్ టాయిలెట్లను ఏర్పాటు చేయడమవుతుంది?

సమాచార, సాంకేతిక, మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ కె.తారక రామారావు):– (అ) అవునండీ.

(ఆ) పెట్రోలు బంకులలో ప్రస్తుతం ఉన్న టాయిలెట్లను ప్రజలు వినియోగించడానికి వీలుగా పెట్రోలు బంకు

ఆపరేటర్ల నుండి జిహెచ్‌యంసి లోని ఎయంఓహెచ్‌లు రాతపూర్వక అనుమతులను పొందుతున్నారు. టాయిలెట్ల సౌకర్యం ఉందని దారి చూపుతూ పెట్రోలు బంకుల వెలుపల సైన్ బోర్డులను కూడా ఏర్పాటు చేసింది. ప్రస్తుతం 295 పెట్రోలు బంకు ఆపరేటర్లు ఇందుకు ప్రధానంగా అంగీకరించారు. అందులో పబ్లిక్ టాయిలెట్లను ప్రజలకు అందుబాటులో ఉంచడానికి 194 పెట్రోలు బంకులు అనుమతిచ్చాయి.

(ఇ) 194 టాయిలెట్లన్నింటినీ ప్రజలు వినియోగిస్తున్నారు

**డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజక వర్గం – వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):–** అధ్యక్షా, in principle accept చేసిన 295 లో 194 మాత్రమే ఇప్పటికి వినియోగంలో ఉన్నాయని చెప్పారు. మిగతా 101 కి సంబంధించి పెట్రోలు బంకు ఆపరేటర్లు అనుమతి ఇచ్చి చాలా రోజులైంది. వాటన్నింటినీ కూడా ఎప్పటి వరకు వినియోగంలోకి తీసుకరావడానికి ఆస్కారం ఉంది? రెండు – ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిహెచ్‌యంసి సొంతంగా సుమారు 400 పబ్లిక్ టాయిలెట్లను హైదరాబాదు నగరంలో ఏర్పాటు చేసినట్లు పేపర్లలో వచ్చింది. అవి వినియోగంలో ఉన్నాయా? లేనట్లయితే ఎప్పటి వరకు వినియోగంలోకి తెస్తారు? మూడు – జిహెచ్‌యంసి అనేక హోటల్స్‌తో కన్సెంట్ తీసుకోవడం జరిగింది. 390 హోటల్స్ కన్సెంట్ ఇచ్చినట్లుగా పేపర్లలో రావడం జరిగింది. వాటిని వినియోగించుకోవడానికి ఇంకా టైముందా? లేక అవి ఆల్‌రెడీ వినియోగంలో ఉన్నాయా? నాలుగు – కార్పొరేటు సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద హైదరాబాదులో టాయిలెట్స్ ఏర్పాటు చేయడానికి చాలా కంపెనీలు ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నాయి. 15చోట్ల కేవలం మహిళలకే ఏర్పాటు చేసినట్లుగా తెలిసింది. ఇంకా వాటిని పెంచడానికి, సియస్ఆర్ క్రింద కంపెనీలు టాయిలెట్స్ ఏర్పాటు చేయడానికి జిహెచ్‌యంసి వైపు నుంచి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ప్రభుత్వానికి పైసా ఖర్చు లేకుండా కంపెనీల ద్వారా అద్భుతంగా ఏర్పాటు చేసే అవకాశం ఉంది కాబట్టి ఎప్పటిలోగా కంప్లీట్ చేస్తారో తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు:–** అధ్యక్షా, ఎన్ని టాయిలెట్స్ యూజ్‌లో ఉన్నాయన్నది ముఖ్యం కాదు కానీ వాటిని సరిగ్గా మెయిన్‌టెయిన్ చేస్తున్నారా లేదా అన్నది ముఖ్యం. నేను కొన్ని టాయిలెట్స్‌కు పర్సనల్‌గా వెళ్లి చూశాను. అక్కడ మనుష్యులు లేరు, నీళ్లు లేవు. లోపల ఎంత shabby గా ఉందంటే కనీసం కాలు పెట్టే పరిస్థితి లేదు. అలాంటి టాయిలెట్స్ మనకు ఎన్ని ఉన్నా లాభం లేదు. కొంచెం కట్టినా వాటికి పర్‌ఫెక్టుగా ఒక మెకానిజం ఏర్పాటు చేస్తే పబ్లిక్‌కి ఉపయోగ పడతాయి. టాయిలెట్స్ కట్టడం కాదు, వాటి నిర్వహణ ముఖ్యం. 24 గంటలు చూసే వాళ్లు కావాలి. అక్కడ బెగ్గర్స్‌ని, వాళ్లని, వీళ్లని తీసుకొచ్చి కూర్చోబెడుతున్నారు. ఎవ్వరూ కూడా అక్కడికి వెళ్లే పరిస్థితి లేదు. పెద్ద సంఖ్యలో కట్టడం కాదు, తక్కువ సంఖ్యలో కట్టినా ఒక హైజీనిక్ కండిషన్‌లో టాయిలెట్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** ఛైర్మన్ సార్, గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు అడిగిందే మా దృష్టిలో కూడా ఉంది. ఏ పెట్రోలు బంకులో ఉన్న టాయిలెట్‌కు పోయినా క్లీనింగ్ సరిగా లేదు, 90 శాతం బంకుల్లో టాయిలెట్స్ పరిస్థితి ఆ విధంగానే ఉంది. చాలా చోట్ల నీళ్లు రావు, వాష్ బేసిన్స్ లేవు. కార్పొరేటు కంపెనీలు గొప్పగా చెప్పుకుంటున్న, వారు నిర్వహిస్తున్న టాయిలెట్లలో కొన్నింటిని మేము ఐడెంటిఫై చేస్తాం, లేదంటే మీరు ఐడెంటిఫై చేయండి, ఆల్ పార్టీ సభ్యులం పోదాం, అవి ఏవిధంగా నిర్వహించబడుతున్నాయో చూద్దాం. కంపెనీ పెట్రోల్ పంపుల్లో ఉన్న టాయిలెట్స్ నిర్వహణ కూడా సక్రమంగా లేదు. బాత్రూముల విషయం చిన్నదిగా అనిపిస్తుంది కానీ health is more important. ఈ క్వశ్చన్‌కి సంబంధం లేదు కానీ మీరు ఒక ముఖ్యమైన శాఖలో ఉన్నారు కాబట్టి చెబుతున్నాను. హైవేస్‌లో ఉండే పెట్రోలు బంకుల్లో కూడా టాయిలెట్స్ సరిగా లేవు, చాలా ఇబ్బందికరమైన పరిస్థితులున్నాయి. ఈవెన్ హరిత హోటల్స్‌లో కూడా బాత్రూములు సరిగా లేవు.

**శ్రీ కె. తారక రామారావు:–** ఛైర్మన్ సార్, గౌరవ సభ్యులు రాజేశ్వర్ రెడ్డి గారు, ప్రభాకర్ గారు, షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ విలువైన సూచనలు చేశారు. వారు చెప్పినట్లుగా నిజానికి ఒక ముఖ్యమైన సబ్జెక్టు ఇది. వినడానికి లేదా చర్చించడానికి ఇదో చిన్న సమస్య అనుకున్నప్పటికీ పారిశుధ్యం అన్నది చాలా ముఖ్యం. భారత ప్రభుత్వం కానీ, తెలంగాణ ప్రభుత్వం కానీ తీసుకున్న స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ నినాదంలో కూడా ఇదొక కీలకమైన అంతర్భాగం. ఒక విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసేదేమంటే, గతంలో కూడా బిల్డింగ్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఉన్నాయి. జిహెచ్‌యంసిలోనే కాదు టౌన్ ప్లానింగ్ నిబంధనల ప్రకారం టాయిలెట్ అన్నది వాళ్ల పెట్రోలు బంకులో

వాళ్ల కోసమే కాదు పబ్లిక్‌కి కూడా యాక్సెస్ ఉండే విధంగా కట్టాలనే నిబంధన ఉన్నప్పటికీ కూడా దాన్ని ఏనాడూ అమలు చేయలేదు. మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకసారి కాదు పలు దఫాలు వాళ్లతో చర్చించాం. ఇంతకు ముందు సభ్యులు రాజేశ్వర్‌రెడ్డిగారు చెప్పినట్లుగా వాళ్లనుంచి కొంత రెసిస్టెన్స్ కూడా ఉంది. ప్రైవేటుగా మేము మా పెట్రోలు బంకుల్లో టాయిలెట్స్ కట్టుకుంటే వాటిని వాడుకోవడానికి పబ్లిక్‌ను ఎలా అనుమతించాలంటూ కొంత ప్రతిఘటించినా, వాళ్లను పలు దఫాలు పిలిచి, జిహెచ్‌యంసి ద్వారా కౌన్సిలింగ్ చేయించి, గాంధీగిరి పద్ధతిలో వాళ్లను ఒప్పించి, మెప్పించి, మొత్తం 295 ఉంటే అందులో సింహభాగంలో ఇప్పటికే ప్రారంభించడం జరిగింది. దీంతోబాటు జిహెచ్‌యంసి పరిధిలో బిఓటి మోడల్‌లో 135, ప్రీ ఫ్యాబ్రికేటెడ్ మోడల్‌లో 109, సులభ్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో 36, షీటాయిలెట్స్ 22, కమ్యూనిటీ టాయిలెట్స్ 20, ఇంజినీరింగ్ టాయిలెట్స్ 57 .. మొత్తం కలిపి 451 టాయిలెట్స్ ప్రస్తుతం వినియోగంలో ఉన్నాయి. 62 వివిధ దశలలో ఉన్నాయి.

గౌరవ సభ్యులు రాజేశ్వర్ రెడ్డిగారు మాట్లాడుతూ, కొంత ప్రైవేటు కంపెనీల ద్వారా సియస్‌ఆర్ క్రింద టేకప్ చేస్తే బాగుంటుందన్నారు. మంచి ఆలోచన. ఈ ఆలోచన ఇప్పటికే చేశాం. సియస్‌ఆర్ క్రింద హడ్కో, యస్‌బిఐ, యన్‌యండిసి, బిడియల్ వాళ్లు ఇచ్చిన రూ.3కోట్లతో ఇప్పటికే టాయిలెట్స్ నిర్మాణం చేస్తున్నాం. మన హైదరాబాదు నగరంలో చేస్తున్న ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి, నగరంలోని పెట్రోలు బంకుల్లో ఉన్న టాయిలెట్స్‌ను పబ్లిక్ వినియోగం కోసం తీసుకొచ్చిన దాన్ని అభినందిస్తూ వారేమన్నారంటే – స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో పెట్రోలు బంకుల్లో టాయిలెట్స్‌ను విధిగా పెట్టండని మిగతా రాష్ట్రాలను, నగరాలను భారత ప్రభుత్వం కోరిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు ప్రభాకర్ గారు మాట్లాడుతూ, ఒక ముఖ్యమైన మాట చెప్పారు. కేవలం టాయిలెట్స్ కడితే సరిపోదు, వాటిని ఏవిధంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చేస్తున్నామన్నది ముఖ్యమన్నారు. తప్పకుండా వాళ్లు చెప్పిన సూచనను పాటిస్తాం. ఈ టాయిలెట్స్‌ను పరిశుభ్రంగా ఉంచడానికి, సక్రమంగా నిర్వహించడానికి అవసరమైతే దానికి ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. సెల్ఫ్ క్లీనింగ్ టాయిలెట్స్ కూడా పెట్టాం. కేవలం హైదరాబాదులోనే గాకుండా వరంగల్ లాంటి పట్టణాలలో కూడా ఈ సెల్ఫ్ క్లీనింగ్ టాయిలెట్స్‌ను పెట్టాం. మనుష్యులు వెళ్లి క్లీన్ చేసే అవసరం లేకుండా వాటంతట అవే క్లీన్ చేసుకునే విధంగా, కొంత ఎక్స్‌పెన్సివ్ అయినప్పటికీకూడా వాటిని ఏర్పాటు చేస్తున్నాం. టాయిలెట్స్‌లో నీళ్లు ఉండడం లేదు, నిర్వహణ చేసే వాళ్లు లేరని అన్నారు. ఆ విషయంపై చర్యలు తీసుకుంటాం.

గౌరవ యల్‌ఓపి గారు మాట్లాడుతూ, కేవలం హైదరాబాదులోనే కాదు బయట కూడా రెస్ట్ ఏరియాస్ లేవన్నారు. ఆర్ అండ్ బి మినిస్టర్‌గారు ఇక్కడ లేనప్పటికీ వారి దృష్టికి తీసుకెళతాను. ఇతర దేశాలలో ఏవిధంగానైతే హైవేస్‌లో రెస్ట్ ఏరియాస్ ఉంటాయో, అదే మాదిరిగా మన దేశంలో కూడా ఏర్పాటు చేయాలనే ఆలోచన భారత ప్రభుత్వానికి ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించింది. హరిత హోటల్స్, గవర్నమెంటు ఓన్డ్ హోటల్స్‌లో కూడా టాయిలెట్స్ నిర్వహణ సరిగా లేదన్నారు. ఆ విషయంలో కూడా నేను ఖచ్చితంగా శ్రద్ధ తీసుకొని, సంబంధిత గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి, తప్పకుండా వాటిని కూడా సరిజేస్తామని తెలియజేస్తున్నాను.

## స్థానిక సంస్థలకు నిధుల మంజూరు మరియు నిధుల విడుదల

ప్రశ్న నెం.2178(30)

సర్వశ్రీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, వి.భూపాల్‌రెడ్డి, ఎంఎల్‌సిలు:– గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గత రెండు సంవత్సరాలలో స్థానిక సంస్థలకు మంజూరు చేసి మరియు విడుదల చేసిన నిధుల వివరాలేమిటి;

(ఆ) రాష్ట్రంలో స్థానిక సంస్థల ప్రస్తుత ఆర్థిక పరిస్థితి తెలియజేస్తారా?

పంచాయతీరాజ్ శాఖామంత్రి (శ్రీ జూపల్లి కృష్ణా రావు):– (అ) గత రెండు సంవత్సరాలలో మంజూరు చేసి, విడుదల చేసిన నిధుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

(రూ.కోట్లలో)

| సంవత్సరం | కేటాయింపు | విడుదల |
|---|---|---|
| 2015–16 | 880.64 | 809.17 |
| 2016–17 | 1315.17 | 1146.94 |

(ఆ)

2017-18 1318.72 601.61

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులకు అదనంగా స్థానిక సంస్థల స్వంత నిధుల వనరులు కూడా ఉన్నాయి.

**శ్రీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి (స్థానిక సంస్థలు-మహబూబ్‌నగర్)ః-** అధ్యక్షా, వాస్తవానికి మన గ్రామీణ వ్యవస్థ చాలా పెద్దది. 70 నుంచి 80 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో ఉంటారు. లోకల్ బాడీస్ పటిష్టంగా ఉంటే రాష్ట్రం బాగుంటుందని మనందరికీ తెలుసు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక మండలంలో చూస్తే - 2016-17లో గ్రాంటు మిగతా నిధులు అన్నీ కలిపి ప్రభుత్వం నుండి రూ.5.85లక్షలు ఆ మండలానికి వస్తే, అందులో రూ.4.86లక్షలు జీతాల క్రింద తీసుకోగా, మిగతా రూ.1.05లక్షలు మాత్రమే సంవత్సరం మొత్తానికి వస్తే, ఇక మండల వ్యవస్థ ఏవిధంగా నడుస్తుందో ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను.

మేమంతా లోకల్ బాడీస్ నుండి వచ్చాం. లోకల్ బాడీస్‌లో పార్టీలు ముఖ్యం కాదు, వ్యవస్థ ముఖ్యం. వ్యవస్థ బాగుపడాలంటే నిధులు పుష్కలంగా ఇవ్వవలసిన అవసరం ఉంది. చాలా జిల్లా పరిషత్‌లలో చూస్తున్నాం. అన్ని పార్టీలకు చెందిన జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు సమావేశాలను బాయ్‌కాట్‌చేస్తున్న విషయాలు ఈ మధ్యన పేపర్లలో కూడా రావడం జరిగింది. లోకల్ బాడీస్‌కి ఎక్కువ నిధులు ఇవ్వండి. 1981లో పంచాయతీ సమితిలు ఉన్నపుడు లోకల్ బాడీస్ పవర్‌ఫుల్‌గా ఉండేవి. ఆ తర్వాత మండల్‌వ్యవస్థ రావడంతో లోకల్‌బాడీస్ క్రమేపీ బలహీన పడ్డాయి. మూడంచల వ్యవస్థ నుంచి ఐదంచల వ్యవస్థ వచ్చింది, ఇచ్చిన నిధులు కూడా సక్రమంగా వినియోగించబడడం లేదు. గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే, లోకల్‌బాడీస్‌కి ఎక్కువ నిధులు ఇచ్చి వాటిని బలోపేతం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. లోకల్ బాడీస్ బలోపేతం అయితేనే గ్రామీణ వ్యవస్థ, మండల వ్యవస్థ, జిల్లాపరిషత్తులు పనులు చేసి గ్రామీణ ప్రాంతాన్ని డెవలప్ చేసే అవకాశం కలుగుతుందని ప్రభుత్వానికి మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

11.00 ఉ. అధ్యక్షా, జిల్లా పరిషత్తులు ఏర్పడి దాదాపు మూడున్నర సంవత్సరాలు కావస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తులో సీనరేజ్ రూ.15 లక్షలు, పర్‌క్యాపిటా/పర్ హెడ్ రూ.4.00లు చొప్పున వచ్చే రూ.59.00లక్షలు, ఈవిధంగా మొత్తం కలుపుకుంటే రూ.3.00కోట్ల నుండి రూ.4.00 కోట్ల వరకు నిధులు వస్తాయి. కానీ, ఒక జిల్లా పరిషత్తులో పాత మండలాలు 64 ఉన్నాయి. ఐదారు కోట్ల నిధులొస్తే ఆ 64 మండలాల జెడ్పీటిసిలు ఆయా ప్రాంతాల్లో ఏవిధంగా అభివృద్ధి చేయగలుగుతారు? నిజామాబాద్‌తోపాటు కొన్ని జిల్లా పరిషత్తుల్లో అన్ని పార్టీలకు చెందిన జెడ్పీటీసిలు జెడ్పీ సమావేశాలను బాయ్‌కాట్‌చేస్తున్నారు. మేము స్థానికసంస్థల తరపున ఎన్నికయ్యాం. కాబట్టి, వారి తరపున అడగాల్సిన బాధ్యత మా మీద ఉంది. నేను పంచాయితీ సమితిలో చేశాను, మండల పరిషత్ ప్రెసిడెంట్‌గా పని చేశాను, జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గా పనిచేశాను. కాబట్టి, ఆ వ్యవస్థ యొక్క సమస్యల గురించి నాకు బాగా అవగాహన ఉంది. కాబట్టి, స్థానికసంస్థలకు ఎక్కువ నిధులు మంజూరు చేయడం ద్వారా వాటిని బలోపేతం చేయాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ః-** అధ్యక్షా, గౌరవ సభ్యులు దామోదర రెడ్డి గారు పంచాయితీ వ్యవస్థ నుండి వచ్చారు కాబట్టి, వారు చాలా వివరంగా చెప్పారు. మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఏముందంటే, ఈ సంవత్సరం ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌లో రూ.1318 కోట్లలో ఇప్పటికి రూ.601 కోట్లు నిధులు, అంటే దాదాపు 42 శాతం నిధులు విడుదల అయ్యాయి. ఇంకా బడ్జెట్ నిధుల విడుదల కోసం రెండు, మూడు మాసాలు మాత్రమే మిగిలి ఉన్నాయి. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నిధులు విడుదల కావు. గౌరవ సభ్యులు ప్రస్తావించినట్లు, నిజామాబాద్ జిల్లా పరిషత్తులో పార్టీ భేదం లేకుండా అన్ని పార్టీల జెడ్పీటీసీ, ఎంపిపి ప్రెసిడెంట్లు కలిసి బాయ్‌కాట్ చేసి, జిల్లా పరిషత్తు నుండి వాక్-అవుట్ చేసి వెళ్ళిపోయారు. అక్కడ నేను కూడా ఉన్నాను. జిల్లా పరిషత్ ఛైర్మన్ స్వయంగా నాతో అన్నారు, "అన్నా పేపర్ బిల్లుకు కూడా పైసల్లేవు. టీ బాయ్ కూడా బంద్ చేశాడు, టీ ఇవ్వడట. "టీ"కి డబ్బులు కూడా ఇచ్చేందుకు మా దగ్గర పైసలు లేవు. మా సీనరేజ్ ఫండ్స్ గానీ, వచ్చే ఫండ్స్ కూడా రావడం లేదు. ఈ ప్రభుత్వంలో కంప్లీట్‌గా మాకు నిర్లక్ష్యం జరుగుతోంది" అని చెప్పారు. ఫండ్స్ విషయంలో, 2013-14 ఫైనాన్స్‌లో వచ్చిన డబ్బులు కూడా కరెంటు బిల్లు కొరకు తీసుకుంటున్నారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆయా గ్రామాల అభివృద్ధి గురించి నిధులిస్తే, దాన్ని కరెంటు బిల్లులకు వాడుకుంటున్నారు. దయచేసి, కరెంటు బిల్లుల కోసం కేంద్ర ప్రభుత్వ డబ్బులను వాడుకోకుండా, స్థానిక

సంస్థలకు వారి కరెంటు బిల్లులను వారే కట్టుకునే విధంగా తగిన రెవిన్యూ పెంపొందించే ఏర్పాట్లు చేయండి. కానీ, రాజీవ్‌గాంధీ ఏర్పాటు చేసిన "దిల్లీ సే లేకర్ గల్లీ తక్"‥, అలాంటి ఫండ్స్‌ని కరెంటు బిల్లులకు వాడుకొని గ్రామ పంచాయితీలకు పూర్తిగా నిధులు లేకుండా చేస్తున్నారు. దాదాపు 70 శాతం వరకు గ్రామ కార్యదర్శులు కూడా లేరు. నాలుగైదు గ్రామాలకు ఒక గ్రామ కార్యదర్శులు ఉన్నారు. దాని గురించి కూడా ఆలోచన చేయమని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**డా. ఆర్. భూపతి రెడ్డి:–** అధ్యక్షా, మండల ప్రజా పరిషత్తు, జిల్లా పరిషత్తులైన స్థానిక సంస్థల ప్రతినిధులుగా మేము ఈ సభలోకి రాగలిగాం. కాబట్టి, స్థానిక సంస్థలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రభుత్వానికి తెలిపేందుకే ఈ ప్రశ్నను అడుగుతున్నాను. జిల్లా పరిషత్తులో పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా ఉన్నమాట వాస్తవమే. బాయ్‌కాట్ చేసిన మాట కూడా వాస్తవమే. అదేవిధంగా మండల ప్రజా పరిషత్తు కూడా. మనం కొన్ని నిధులు విడుదల చేసినప్పటికీ, దేనికీ పనికిరాకుండా ఉన్నాయి. కానీ, మనమే ఎన్నికలు నిర్వహించి, వారిని ప్రజాప్రతినిధులుగా ఒప్పుకున్నాం. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనందున గ్రామాల్లోని పనులు చేయించాల్సిన బాధ్యత వారిపైన ఉంటుంది కాబట్టి, వారిని ప్రజలు ప్రశ్నించే అవకాశముంది. కనుక, వాళ్ళకు సరైన నిధులు విడుదల చేయడంలో తగిన శ్రద్ధ తీసుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నో సమస్యలపైన ఎన్నో ఫండ్స్ ఇవ్వడం జరుగుతోంది. గ్రామ పంచాయితీలు బలపడకపోతే, ఈ రాష్ట్రం బలంగా ఉంటుందని మనం అనుకోలేము కనుక, స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని కోరుతున్నాను. అధ్యక్షా, మరొక సమస్య, స్టాంపుల ద్వారా వచ్చిన ట్యాక్స్ గానీ, ఇతరత్రా వచ్చిన ట్యాక్స్‌లను ఒకటి, రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయితీలకు విడుదల చేయడంలేదు. కానీ, వారం రోజుల క్రింద 50 శాతం నిధులను విడుదల చేసినట్లు మాత్రం నాకు సమాచారముంది. మిగతా 50 శాతం నిధులు కూడా విడుదల చేస్తే, ఆ గ్రామ పంచాయితీలు, మండల ప్రజా పరిషత్తులు కొద్దిగా ఉత్సాహంగా పనులు చేస్తాయని తెలుపుతూ, ఇంకా విడుదల చేయాల్సిన 50 శాతం నిధులను ఎప్పటిలోగా విడుదల చేస్తారో తెలపాల్సిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, ఇది చాలా గంభీరమైన సమస్య. కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్, 14th Finance Commission లో ఉన్నటువంటి అనేక చిక్కుముళ్ళతో ఇప్పటి పంచాయితీ ప్రెసిడెంట్లు ఉత్సవ విగ్రహాలుగా ఉంటున్నారు. ఎంపిటీసీలు అయితే, కేవలం ఎమ్మెల్సీలకు ఓటేయడానికి మాత్రమే పనికివస్తున్నారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో డెంగ్యూ పీడిత ప్రాంతాల్లో నేను పర్యటించడం జరిగింది. డి.డి.టి. చుట్టూ చల్లడానికి కూడా అక్కడ సర్పంచులు చందాలు వేసుకున్నటువంటి పరిస్థితి అక్కడ ఉంది. Power to the people అనే పద్ధతిలో, గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా రాజ్యాంగంలోని 73, 74 అధికరణల్లో సవరణని తీసుకొచ్చిన నేపథ్యంలో, కొన్ని అధికారాల బదలాయింపు ఇంకా పెండింగులోనే ఉంది. గ్రామాలను ఒక యూనిట్‌గా చేసే గ్రామ సచివాలయాలు, గ్రామజ్యోతి వంటి అనేక కార్యక్రమాలున్నాయి. గ్రామాల్లో ఇబ్బందులు, ఆర్థిక ఇబ్బందులు కోకొల్లలు. ప్రజారోగ్యం గానీ, మంచినీటి విషయం గానీ, మరే ఇతర కనీస అవసరాల విషయంలో గ్రామాలను ఆదుకోవాల్సిన అవసరముందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం దగ్గర పెండింగులో ఉన్న నిధులు ఎన్ని? ఇంకా ఎన్ని నిధులు రావాల్సి ఉంది? మీ దగ్గరున్నటువంటి స్టాటిస్టిక్స్ ఏమిటి? 14th Finance Commission funds ఎన్ని ఉపయోగించారు? ఎన్ని ఉపయోగించలేదు? స్టేట్ కాంపొనెంట్ ఎంత? సెంట్రల్ కాంపొనెంట్ ఎంత? గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూడా చాలా పేమెంట్స్ అలాగే ఉన్నాయి. కాబట్టి, పంచాయితీలను పరిపుష్టి చేస్తే తప్ప, మనం చేసే ఏ కార్యక్రమానికీ అర్థం ఉండదు. వాళ్ళ వాయిస్‌ను తప్పనిసరిగా ఈ పెద్దల సభ ద్వారా ప్రభుత్వం ప్రాక్టికల్‌గా ఈరోజు ఏదైనా అనౌన్స్‌మెంట్ చేస్తుందని నేను ఆశిస్తున్నాను. ఇది చాలా రిలెవెంట్ క్వశ్చన్ అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

**శ్రీ టి. భాను ప్రసాద్ రావు (స్థానిక సంస్థలు – కరీంనగర్):–** అధ్యక్షా, ఇక్కడ కూర్చున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీలు అందరూ కూడా ఈ ప్రశ్నను చాలా ఆవేదనతో అడిగినట్లు చెప్పక తప్పదు. 14th Finance Commission కు సంబంధించినంత వరకు గతంలో ఒక డిస్ట్రిబ్యూషన్ ప్రాసెస్ ఉండేది. కేంద్రం నుండి వచ్చే నిధుల్లో జిల్లా పరిషత్తుకి 50 శాతం, మండల ప్రజా పరిషత్తుకి 25 శాతం, గ్రామ పంచాయితీకి 25 శాతం నిష్పత్తుల ప్రకారం నిధులు వచ్చేవి. కానీ, 14th Finance Commission లో ఇప్పుడు వచ్చినటువంటి మార్పుల ప్రకారంగా, నిధులను నేరుగా

గ్రామ పంచాయితీలకే ఇవ్వడం ద్వారా, అటు జిల్లా పరిషత్తులకు గానీ, ఇటు మండల ప్రజా పరిషత్తులకు గానీ ఒక్క రూపాయి కూడా నిధులు రానటువంటి పరిస్థితి నెలకొంది. జిల్లా పరిషత్తులు, మండల ప్రజా పరిషత్తులు తమ విధులు నిర్వర్తించేందుకు కావలసిన నిధులు కావాలని అడుగుతున్నాయి. నిధులుంటేనే విధులుంటాయి. విధులుంటే నిధులుండాలి. ఒకటి లేకుండా మరొకటి లేని పరిస్థితి.

అధ్యక్షా, 14th Finance Commission నుండి రావలసిన పర్సెంటేజ్ నిధులు రాని పరిస్థితి ఒకటైతే, రాష్ట్ర ప్రభుత్వం తరపున రిజిస్ట్రేషన్స్ నుండి రావలసిందిగానీ, మినరల్ సెస్‌కు సంబంధించిన నిధులు గానీ రాకపోవడం మరొకటి. అన్ని జిల్లాల్లో, అన్ని మండలాల్లో మినరల్ సెస్ వచ్చేటువంటి పరిస్థితి లేకపోయినా, కొన్ని మండలాల్లో, ఉదాహరణకు కరీంనగర్ జిల్లాలోని చాలా మండలాల్లో పెద్ద ఎత్తున గ్రానైట్ క్వారీయింగ్ జరుగుతోంది. వాళ్ళ కళ్ళముందే గ్రానైట్ క్వారీయింగ్ జరుగుతూ, పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వస్తూ, ఆ గ్రానైట్ క్వారీయింగ్ ప్రాసెస్‌లో ఆ గ్రామాల్లో ఉన్నటువంటి రోడ్లన్నీ కూడా పూర్తిగా దెబ్బతింటున్నప్పటికీ, వాళ్ళకు ఆదాయం రానటువంటి పరిస్థితులు ఉండడం వాస్తవం. కాబట్టి, మినరల్ సెస్‌కు సంబంధించినటువంటి నిధుల్ని ఎప్పటిలోగా విడుదల చేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను.

పెద్దలు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఎంపిటిసి సభ్యులు కేవలం ఎమ్మెల్సీలకు ఓట్లు వేయడానికి ఉన్నారన్నట్లుగా పరిస్థితి ఉందని అన్నారు. కానీ, స్థానికసంస్థల ఎమ్మెల్సీలలో చాలామంది ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగినందున, వాళ్ళకు ఆ ఓటు వేసేటువంటి అవకాశం కూడా రాలేదు. ఆ అవసరం కూడా పడలేదు. అధ్యక్షా, వాళ్ళకు రావలసిన నిధులు, విధులు ఏవిధంగానైనా సమకూర్చి వాళ్ళను పూర్తిగా ఈ సిస్టమ్‌లోకి తీసుకురాలేక పోయినట్లయితే, ఒకప్పుడు "నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు" అనే ఒకపాట ఉండేది, ఆవిధంగా వచ్చేసారి జరగబోయే ఎన్నికల్లో, "నేను పోటీ చేయను జెడ్పీటీసీకి" అనే పరిస్థితి వచ్చే అవకాశముంది. కాబట్టి, దయచేసి జిల్లాపరిషత్తులకు, మండల ప్రజా పరిషత్తులకు నిధులు, విధులు సమకూర్చేటువంటి చర్యలు తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

**డా. ఆర్. భూపతి రెడ్డి:–** అధ్యక్షా, స్థానిక సంస్థలంటే, జిల్లా పరిషత్తులే కాకుండా మునిసిపల్ కార్పొరేషన్లు కూడా ఉన్నాయి. నిజామాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ మునిసిపల్‌కార్పొరేషన్లు ఉన్నాయి. ప్రభుత్వం ప్రతీ మునిసిపల్ కార్పొరేషన్‌కు రూ.100.00 కోట్లు మంజూరు చేసింది. ఆర్మూరు, కామారెడ్డి వంటి మునిసిపాలిటీలు దాదాపుగా 40 దాకా ఉన్నాయి. వాటికేమో రూ.50.00 కోట్లు మంజూరు చేసింది. మునిసిపాలిటీలకూ, మునిసిపల్ కార్పొరేషన్లకూ కావలసిన నిధులను బడ్జెట్‌లో పెట్టి మంజూరు చేస్తున్నారు. కానీ, జిల్లా మొత్తానికి సంబంధమున్న జిల్లా పరిషత్తులకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం ద్వారా కనీసం రూ.100.00 కోట్లు అయినా మంజూరు ఇవ్వాలని కోరుతున్నాను. జెడ్పీటీసీ, ఎంపీటీసీలకు పర్‌క్యాపిటా ఆదాయం రూ.8.00లుగా ఉంటే, రూ.5.00లుగా గ్రామ పంచాయితీలకు ఉంది. కానీ, ఈ టారిఫ్‌ను 1980లో నిర్ణయించడం జరిగింది. ప్రస్తుతం, ఇన్‌ఫ్లేషన్ ప్రకారం పర్‌క్యాపిటా ఆదాయాన్ని 2017 సంవత్సరానికి తగ్గట్లుగా పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా అని అడుగుతూ, దయచేసి ఈ విషయంలో పాజిటివ్‌గా కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. 1980 నుండి 2017 సంవత్సరం వరకు పర్‌క్యాపిటా ఇన్‌కమ్ 10 రెట్లు పెరిగిందనుకుంటే, జిల్లా పరిషత్తులకు, మండల ప్రజా పరిషత్తులకు వచ్చే పర్‌క్యాపిటా ఇన్‌కమ్ దాదాపుగా రూ.80.00లుగా ఉంటుంది. కాబట్టి, ఈ రెండు అంశాలను పరిశీలించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

SRI. SYED AMINUL HASAN JAFRI (LOCAL BODIES - HYDERABAD):-

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): ایک ہی supplementary ہے صاحب! وہ یہ کہ مرکزی حکومت فینانس کمیشن کا تقرر کرتی ہے ہر پانچ سال میں' پنچایت راج 'میونسپل اور دستوری ترامیم ایکٹس آتے رہے ہیں۔ اس کے تحت every five years State Finance Commission also has to be constituted. اور پنچایت راج ڈپارٹمنٹ کو initiative دینا پڑھتا ہے۔ وہ لوگ یہ کرتے ہیں کہ پنچایت راج اداروں سے ہٹ کے جو بھی ادارہ جات مجالس مقامی ہیں، ان کا بھی State Finance Commission ہر پانچ سال میں سفارشات دیتا ہے۔ تلنگانہ بنے ساڑھے تین سال کا عرصہ ہوگیا ہے۔ اس سے قبل ایک سوال آیا تھا تو جواب دیا گیا تھا کہ فینانس کمیشن کو تشکیل دیا جارہا ہے۔ State Finance Commission Constitute کیا گیا ہے یا نہیں؟ اور دوسرا یہ کہ جو بھی State Finance ریاستی و مرکزی فینانس کا تقرر ہوتا ہے اس کے تحت عوامی سماعت بھی کی جاتی ہے' اور تمام سیاسی جماعتوں کو مدعو جاتا ہے لیکن تین سال میں ایسا کچھ نہیں ہوا۔ تو میں یہ چاہتا ہوں کہ State Finance Commission Amendments عمل لاکر کمیشن کو جلد سے جلد تشکیل دینا چاہئے، کیوں کہ Per Capita Grants جو دیئے جارہے ہیں، میونسپل کارپوریشنس' گرام پنچایت ہو کہ منڈل پریشد Per Capita Grants ایک عرصہ پہلے متعین کئے گئے تھے آج تک اسی پر ہو رہا ہے۔ اور جو دوسرا یہ ہے مرکزی حکومت 14th Finance Commission Recommendation Accept کر کے States میں 50% Central taxes ہیں۔ اس کا devolution کر رہی ہے۔ اب یہاں پر State کے اندر پنچایت راج بڑی ہے اور Urban Local Bodies وہ State کے ڈیولیشن کر رہے ہیں' وہ بہت کم ہیں، جلد سے جلد State Finance Commission Constitute کرنا چاہئے۔

**శ్రీ జూపల్లి కృష్ణారావు:** అధ్యక్షా, ఈ అంశానికి సంబంధించి, గౌరవ ప్రతిపక్షనాయకులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ గారు, గౌరవ సభ్యులు దామోదర రెడ్డి గారు, భూపాల్ రెడ్డి గారు, పొంగులేటి సుధాకర్ రెడ్డి గారు,భాను ప్రసాద్ గారు, జాఫ్రీ గారు మరియు భూపతి రెడ్డి గారు చాలా అంశాలను ప్రస్తావించారు. ప్రతీ అంశం గురించి సమాధానం చెప్పే ముందు ఒక వాస్తవం చెప్పాలి. మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు, గ్రామ పంచాయితీలకు నిధులు రావడం లేదు, రకరకాల సమస్యలు వస్తూ ఉన్నాయని అపోహలున్నాయి. ఈ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అప్పటి వరకు ఉన్నటువంటి చట్టాలను మార్చలేదు. ఈ పర్‌క్యాపిటా/ పర్ హెడ్ గ్రామాలకు రూ.4.00లు, మండలాలకు రూ.8.00లు, జిల్లా పరిషత్తులకు రూ.4.00లు అదేవిధంగా కొనసాగుతున్నాయి. సీనరేజ్ విషయంలో కూడా అదేవిధంగా కొనసాగుతోంది. 2013–14లో తెలంగాణ రాష్ట్రంలో ఖర్చు చేసిన నిధుల గణాంకాలను పరిశీలిస్తే.., Per capita, seinerage, honorarium, c.c. charges, professional tax, 13th Finance Commission, 14th Finance Commission and SFC... వీటన్నింటినీ కలగలిపి 2013–14 సంవత్సరంలో రూ.351.31 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 2014–15 సంవత్సరంలో రూ.735 కోట్లు, 2015–16 సంవత్సరంలో రూ.756 కోట్లు, 2016–17 సంవత్సరంలో రూ.1054 కోట్లు, 2017–18 సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.536 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇవి వాస్తవంగా ఖర్చు చేసిన గణాంకాలు అధ్యక్షా.

గౌరవ సభ్యులు ప్రస్తావించినట్లుగా, ఈ సమస్య ఎందుకు వస్తుందని చూస్తే, ప్రధానంగా గతంలో గ్రామ పంచాయితీలకు, జిల్లా పరిషత్తులకు, మండల ప్రజా పరిషత్తులకు 25, 50, 25 నిష్పత్తిలో నిధులు వచ్చేవి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చినటువంటి 14th Finance Commission నిధులను మొత్తంగా గ్రామ పంచాయితీలకు కేటాయించిన కారణంగా, ఈ గ్యాప్ వస్తోంది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా కూడా మార్పులు చేయలేదు. ఎక్కడా కూడా తగ్గించలేదు. అలాగే, 14th Finance Commission గురించి గౌరవ ప్రతిపక్ష నాయకులు ప్రస్తావించారు. ఇంకా రూ.583 కోట్లు కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సి ఉంది. అవి రాగానే విడుదల చేసే ఏర్పాట్లు చేస్తాం. గ్యాప్ అనేది ఉండదు. ఈ ఆర్థిక సంవత్సరానికి ఇంకా నాలుగు నెలల సమయముంది. కరెంటు బిల్లుల గురించి ప్రస్తావించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కరెంటు బిల్లులకు సంబంధించి ఎక్కడా కూడా వాళ్ళ సోర్స్ నుండి డిడక్ట్ చేయలేదు. గ్రామ పంచాయితీల కరెంటు బిల్లులను చెల్లించే బాధ్యత వాళ్ళపైనే ఉంటుంది. ఎక్కడా కూడా కోత పెట్టలేదు. ఎక్కడా కూడా డిడక్ట్ చేసే కార్యక్రమం చేయలేదు.

స్థానిక సంస్థల గురించి గౌరవ సభ్యులు ప్రస్తావించడం జరిగింది. గడచిన నాలుగు రోజుల క్రితమే స్టాంప్ డ్యూటీలో రూ.400.00కోట్లు జిల్లా పరిషత్తులకు విడుదల చేయడం జరిగింది. రూ.77,62,41,000/- జిల్లా పరిషత్తులకు, రూ.77,62,41,000/- మండల ప్రజా పరిషత్తులకు, గ్రామ పంచాయితీలకు రూ.232,91,84,000/- స్టాంప్ డ్యూటీలో భాగంగా గడచిన వారం రోజుల క్రితమే విడుదల చేయడం జరిగింది.

**11.20 ఉ.** గ్రామ పంచాయితీల్లో అధిక శాతం నిధులుతాగు నీటికి, మోటర్ మరమ్మత్తులకి, బోర్‌వెల్స్ మరమ్మత్తులకి అలాగే ఎలక్ట్రిసిటీ వంటి పనులు జరిపించడానికి ఉపయోగిస్తారు. జనవరి, 2018 నుండి గ్రామ పంచాయితీల్లో తాగునీటి సమస్యను తీర్చబోతున్నాము. గ్రామ పంచాయతీలకు, మండలాలకు, జిల్లాలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో గ్యాప్స్ లేకుండా ఉండేందుకు త్వరలో ఒక సమగ్రమైన చట్టాన్ని రూపొందించబోతున్నాము.

ప్రభుత్వం ఏర్పడిన మూడు సంవత్సరాల్లోనే గతంలో కంటే ఎక్కువ నిధులను కేటాయించడం జరిగింది. గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, జడ్‌పిటిసి, జిల్లా పరిషత్ ఛైర్మన్‌ల వేతనాలు కూడా గతంలో కంటే పెద్దఎత్తున పెంచడం జరిగింది. సర్పంచ్‌లకు రూ.1,000/- ఉంటే, రూ.5,000/-లు చేయడం జరిగింది. ఎంపిటిసిలకు గతంలో రూ.750/- ఉంటే, రూ.10,000/-లు చేయడం జరిగింది. ఎంపిపిలకు రూ.2,250/- ఉంటే, రూ.10,000/-లు చేయడం జరిగింది. జెడ్‌పిటిసిలకు రూ.1500/-లు ఉంటే, రూ.10,000/- చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఛైర్మన్‌లకు రూ.7,500/- ఉంటే, రూ.1,00,000/- జీతాలు ఇచ్చేటువంటి ఏర్పాటు చేశాం.

ప్రభుత్వానికి ఈ వ్యవస్థ బాగుపడాలనే ఉద్దేశం ఉంది కాబట్టే, గ్రామాలు పరిశుభ్రంగా ఉండడం కోసం గత సంవత్సరం సి.సి. రోడ్ల కొరకు సుమారు రూ.1,000కోట్లు మంజూరు చేయడం జరిగింది. గ్రామ పంచాయతీల నుండే నిధులు ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా రాష్ట్రప్రభుత్వమే

గ్రామ పంచాయతీల కొరకు అధికంగా నిధులు కేటాయిస్తుంది.

నిధుల విడుదలలో ఎక్కడా కూడా గ్యాప్ లేదు. గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉండడం కొరకు రిక్షాలు, తడిచెత్త, పొడిచెత్త డబ్బాలు సరఫరా చేస్తున్నాము. అలాగే డంప్‌యార్డులను కూడా ఏర్పాటు చేస్తున్నాము. త్రాగునీటి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే రూ.40,000కోట్లు కేటాయించి వాటర్ గ్రిడ్‌లు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాము. గ్రామ పంచాయితీలైనా, మండలాలైనా, జిల్లా పరిషత్తులైనా అంతిమంగా ఎవరికీ ఏ నిధులు కేటాయించినా ఖర్చు చేయాల్సింది గ్రామాల్లోనే కాబట్టి, గ్రామాల సమస్యల పరిష్కారం కొరకు గతంలో ఎప్పుడూ లేనివిధంగా పెద్దఎత్తున నిధులను వెచ్చిస్తున్నాము. డైరెక్టుగా వచ్చినా, ఇన్‌డైరెక్ట్‌గా వచ్చినా అంతిమంగా ప్రజాప్రతినిధులు అన్నింటిలో భాగస్వాములై వారియొక్క గౌరవ ప్రతిష్టలు పెంచుకునేటువంటి కార్యక్రమాలు చాలా చేస్తున్నాము. గౌరవ సభ్యులన్నట్లుగా ఈ నిధుల గ్యాప్ ఏదైతే ఉందో అది కేవలం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా ఈ గ్యాప్ వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు రాష్ట్రమంత్రిగా నేనైనా అదనపు నిధుల కొరకు కేంద్ర ప్రభుత్వం దగ్గర చాలాసార్లు రిప్రజెంట్ చేయడం జరిగింది.

అన్ని సమస్యలు శాశ్వతంగా పరిష్కారమయ్యే పద్ధతిలో పంచాయతీ రాజ్ చట్టాన్ని సమగ్రంగా రూపొందించడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు నిన్ననే శాసనసభలో ప్రకటించడం జరిగింది. నిధుల విషయంలో గౌరవ సభ్యులకు ఎటువంటి అనుమానాలు ఉండాల్సిన అవసరం లేదు.

**శ్రీ వి. భూపాల్ రెడ్డి (స్థానిక సంస్థలు –మెదక్):-** అధ్యక్షా, నేను ఏదో అనుమానం కొరకు అడిగిన ప్రశ్న కాదు. లోకల్ బాడీస్ తరఫున జిల్లా పరిషత్ సమావేశాలకి వెళ్లినప్పుడు వచ్చిన ఇబ్బందిని చెప్పడం జరిగింది. గౌరవ మంత్రివర్యులు ఆ ఇబ్బందిని క్లారిఫై చేయాలి. అదేవిధంగా దయచేసి గౌరవ మంత్రివర్యులు మూడు, నాలుగు జిల్లా పరిషత్ సమావేశాలకు హాజరు కావాలని కోరుతున్నాను. అప్పుడు మంత్రి గారికి జిల్లా పరిషత్ సమావేశాల్లో ఎదురయ్యే సమస్యలేమిటో తెలుస్తాయి. ప్రభుత్వం ద్వారా గ్రామ జ్యోతి అనే కార్యక్రమం తీసుకొని విద్య కమిటీ, పరిశుభ్రంపైన, పారిశుద్ధి పైన మంచినీటి వ్యవస్థపై, రైతులపై కమిటీలు వేయడం జరిగింది. కమిటీలు వేశాం గానీ, అవి ఆక్టివ్ కావడానికి నిధుల అవసరం ఉంటుంది, ఆ నిధులను కేటాయించలేదు. కాబట్టి, అన్ని సమస్యలను బాగా పరిష్కరించేటువంటి ప్రభుత్వాన్ని లోకల్ బాడీస్ పైన కూడా శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను గానీ, ఇంకో మాట చెప్పడం లేదు. అందుకొరకు ఈ సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. అలాగే లోకల్ బాడీస్‌లో ఎదురవుతున్న సమస్యలపై ప్రభుత్వం చర్యలేమి తీసుకుంటుందో తెలియజేయాలని కోరుతున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:-** అధ్యక్షా, ఇంత గంభీరమైన విషయాన్ని, గౌరవ మంత్రివర్యులు చాలా క్యాజ్‌వెల్‌గా చెప్పడం చాలా శోచనీయం. లోకల్ బాడీస్ ఇంత పెద్ద ఎత్తున నిర్వీర్యం అవుతున్నటువంటి పరిస్థితుల్లో ఒక రిజెల్టు ఇవ్వలేదు. స్టేట్ ఫైనాన్స్ కమీషన్ అపాయింట్ చేశారా, లేదా చెప్పలేదు.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): صاحب! میں نے اس کی گذارش کی تھی Finance Commission کے بارے میں اگر منسٹر صاحب اگر بتائیگے تو بہتر ہوگا۔

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, స్థానిక సంస్థలు నిర్వీర్యం కావడానికి ప్రధానంగా రెండు కారణాలున్నాయి. గతంలో త్రీటైర్ సిస్టమ్‌తో ఉన్నటువంటి పంచాయితీరాజ్‌ను ఫైవ్‌టైర్ సిస్టమ్ చేశారు. గౌరవ సభ్యులు శ్రీ కె.దామోదర్ రెడ్డి గారు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా పని చేశారు. ఈ ఫైవ్ టైర్ సిస్టమ్ లోకల్ బాడీస్‌ను బలోపేతం చేయడానికి పని చేస్తుందా, లేదా అనేది గౌరవ సభ్యులు తెలియజేయాలి. అది గతంలో ఉన్నటువంటి యుపిఏ ప్రభుత్వం తీసుకువచ్చింది. అలాగే కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే ఫైనాన్స్ కమీషన్ నిధులు గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్తులకు, జిల్లా పరిషత్తులకు ఒకరేషియోలో డిస్ట్రిబ్యూట్ అయ్యేది. ఇప్పుడు ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చిన తరువాత 14వ ఫైనాన్స్ కమీషన్ నిధులన్నీ కూడా నేరుగా గ్రామ పంచాయతీలకు పంపిస్తున్నారు. ఈ రెండు నిర్ణయాల వల్ల జిల్లా పరిషత్‌లకు గానీ, మండల పరిషత్‌లకు గానీ సరియైన నిధుల ఫ్లో లేకపోవడం వలన ఆశించిన రీతిలో వారు పని చేయలేక పోతున్నారు.

వీటన్నింటినీ గమనించిన గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో మాట్లాడుతూ, మన రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలంటే రూరల్ లోకల్ బాడీస్‌ను, అర్బన్ లోకల్ బాడీస్‌ని తప్పకుండా బలోపేతం చేస్తే తప్ప, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ

కార్యక్రమాల్లో లోకల్ బాడీస్ పార్టిసిపేషన్ ఉంటే తప్ప, మన రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా చేసుకోలేము, ఈ అభివృద్ధి కార్యక్రమాలు కూడా జరగవని అన్నారు. అదే విషయాన్ని న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో చెప్పారని, ఈ విషయాన్ని ప్రధానమంత్రి గారి దృష్టికి కూడా తీసుకువచ్చానని అన్నారు. దేశంలో ఏమి జరుగుతుందో మనకు తెలియదు గానీ మన తెలంగాణ రాష్ట్రాన్ని కష్టపడి సాధించుకున్నాం కాబట్టి, ఈ తెలంగాణ రాష్ట్రంలో లోకల్ బాడీస్‌ని బలోపేతం చేయాలంటే ఒక కొత్త చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరముందని గౌరవ ముఖ్యమంత్రి తెలియజేయడం జరిగింది.

అందుకొరకు లోకల్ బాడీస్‌కి రాష్ట్ర ప్రభుత్వం తరఫున మనమే ఫైనాన్స్ సపోర్టు చేద్దామన్నారు. కొన్ని తండాలని కొత్తగా గ్రామ పంచాయతీలుగా చేద్దామని అనుకుంటున్నాము, హ్యామ్లెట్‌లను కూడా గ్రామ పంచాయతీలుగా చేయాలని అనుకుంటున్నాము. అలా ఐదువందల, ఆరువందల, వెయ్యివంది జనాభా ఉన్నటువంటి పల్లెలను గ్రామ పంచాయతీలుగా చేసుకుంటున్నప్పుడు వాటికి రాబడి, ఇన్‌కమ్ సోర్సెస్ ఉండదు కాబట్టి, ప్రభుత్వ పరంగానే గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని జనాభా ప్రాతిపదికపైన పది లక్షలు, పదిహేను లక్షలు, ఇరవై లక్షలు, ఇరవై ఐదు లక్షలనే విధంగా ఒక్కొక్క యూనిట్‌గా పెట్టుకొని ఒక సమగ్రమైన చట్టాన్ని రూపొందించి అందులో గ్రామ పంచాయతీలను కూడా బాధ్యులుగా చేసి ఒక కమిటీని వేసుకొని వీటిని పరిష్కారం చేయాలనే ఆలోచన గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్నారని మీద్వారా గౌరవ సభ్యులందరికీ, రాష్ట్ర ప్రజానీకానికి కూడా తెలియజేస్తున్నాను.

నిన్న శాసనసభలో జరిగిన హరితహారంపై చర్చలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో గ్రామ పంచాయతీలను పరిపుష్టం చేయడానికి ఒక కొత్త చట్టాన్ని తీసుకురాబోతున్నామని గౌరవ కాంగ్రెస్ పార్టీ సభ్యులకు, భారతీయ జనతా పార్టీ సభ్యుడికి, ఎంఐఎం సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను. వాస్తవంగా గ్యాప్స్ ఉన్నటువంటి విషయాన్ని మేము కూడా ఒప్పుకుంటున్నాము. ఆ గ్యాప్స్ లేకుండా ఈ గ్రామ పంచాయితీలు ప్రజలకు సేవ చేసే విధంగా, గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా, మౌలిక వసతులను కల్పించే విధంగా, సర్వీసెస్‌ను ఎక్స్‌టెండ్ చేసే విధంగా అన్ని చర్యలు తీసుకోబోతున్నాము. అందుకు అవసరమైన సలహాలు, సూచనలు గౌరవ సభ్యులు తెలియజేయాల్సిందిగా మీద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:-** ప్రశ్నోత్తరాల సమయం ముగిసినట్లుగా భావించాల్సిందిగా కోరుతున్నాను. ఇప్పుడు వాయిదా తీర్మానం.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతరులు ఇచ్చినటువంటి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ విడుదల చేసిన గ్రూప్-1 పరీక్షా ఫలితాలను వెల్లడించిన రెండు రోజులకే నిలుపుదల చేయడానికి గల కారణాలు తద్వారా నిరుద్యోగులు, ఉద్యోగాల కోసం నిరీక్షిస్తున్న సమయంలో పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇట్టి నిర్ణయం తీసుకోవడంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా సర్వీస్ కమీషన్‌లో జరుగుతున్న అవకతవకలపై సభను వాయిదావేసి వెంటనే చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమయినది.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్**(మైకు లేకుండా):- అధ్యక్షా, ఒక్కసారైనా అవకాశం ఇవ్వండి.

**మిస్టర్ ఛైర్మన్:-** వేరే ఫామ్‌లో రండి, తప్పకుండా చర్చిద్దాము. సభ్యులు శ్రీ ఎన్.రామచంద్ర రావు గారు ఇచ్చినటువంటి రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యపై మాట్లాడేందుకు సభను వాయిదావేసి వెంటనే చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమయినది.

సభ్యులు వారి, వారి ప్రత్యేకమైన అంశాలను తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

## II. సభా కార్యక్రమం

## ప్రత్యేక ప్రస్తావనలు

(a) **శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజకవర్గం - మహబూబ్‌నగర్, రంగారెడ్డి మరియు హైదరాబాద్):-** అధ్యక్షా, ఈరోజు అమలవుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం మీద ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో అభద్రతా భావం నెలకొన్నది వాస్తవం. ఎందుకంటే, 2001-02 సంవత్సరంలో ఆనాడు ఉన్నటువంటి కేంద్ర ప్రభుత్వం ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రూపకల్పన చేయడం జరిగింది. రూపకల్పన చేసిన కొత్త పెన్షన్ విధానాన్ని అమలు చేస్తరా, లేదా అని ఆయా

రాష్ట్రాల నుండి ఆప్షన్స్ కోరడం జరిగింది. అందులో భాగంగా అప్పుడున్నటువంటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్(సిపిఎస్) విధానాన్ని అమలు చేస్తామని ఆప్షన్ ఇవ్వడం జరిగింది. దాంతో ఈ సిపిఎస్ విధానం అమలు చేస్తామని ఆప్షన్ ఇవ్వడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎవరైతే 1-9-2004 తర్వాత నియామకం కాబడ్డారో వారంతా ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్(సిపిఎస్) విధానంలోకి రావడం జరిగింది.

కాంట్రిబ్యూటరీ పెన్షన్(సిపిఎస్) విధానం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాల నుండి 10శాతం, ప్రభుత్వం నుండి 10శాతాన్ని డిడక్ట్ చేసి, ఎక్కడో ఇన్వెస్ట్ చేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల విరమణ తరువాత చెల్లించే విధంగా ఈ విధానాన్ని రూపకల్పన చేయడం జరిగింది. సుదీర్ఘ కాలంపాటు పని చేసే ఉద్యోగులకు ఉపయోగం ఉందో, లేదో తెలియదు. కానీ, తక్కువ సర్వీసు పని చేసి పదవీ విరమణ పొందే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మాత్రం లాభదాయకం లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఈవిధంగా అభద్రతా భావంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు పని చేయలేరు గనుక ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్(సిపిఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునురుద్ధరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మీద్వారా కోరుతున్నాను.

కాంట్రిబ్యూటరీ పెన్షన్(సిపిఎస్) విధానంలో పని చేసి ఈమధ్య కాలంలో అకాల మరణం చెందినటువంటి ఉద్యోగ, ఉపాధ్యాయులు చాలామంది ఉన్నారు. వారు ఈ కొత్త కాంట్రిబ్యూటరీ పెన్షన్(సిపిఎస్) విధానంలో పని చేయడంతో వారికి ఎలాంటి ఆర్థిక లాభం రాకపోవడం వల్ల చాలా కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉంది. అలాగే తక్కువ సర్వీస్ పని చేసి పదవీ విరమణ పొందినటువంటి ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎలాంటి రిటైర్‌మెంట్ గ్రాట్యుటీ గానీ, డెత్ గ్రాట్యుటీ లేకపోవడం వల్ల చాలా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. కాబట్టి, పదవీ విరమణ పొందినటువంటి మరియు అకాల మరణం చెందినటువంటి ఉద్యోగ, ఉపాధ్యాయులకు రిటైర్‌మెంట్ గ్రాట్యుటీ మరియు డెత్ గ్రాట్యుటీని ప్రభుత్వం తక్షణమే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అలాగే, ఈ కాంట్రిబ్యూటరీ పెన్షన్(సిపిఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కాటేపల్లి జనార్థన్ రెడ్డి గారు ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం గురించి మాట్లాడారు. ఈ అంశాన్ని ప్రభుత్వ పరంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(b) **డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:-** అధ్యక్షా, ఈమధ్య కాలంలో హైదరాబాద్ నగరంలో పాత సినిమా థియేటర్ స్థానాల్లో కొత్త మల్టీప్లెక్స్‌లు వస్తున్నాయి. మంచి మౌలిక వసతులు కలిగినటువంటి వసతులున్నాయనే సంతోషం ఒకవైపు ఉంటే, అక్కడున్నటువంటి సినిమా టికెట్ ధర కంటే అక్కడ అమ్మేటువంటి తిను బండారాల ధర పది రెట్లు ఉంటున్నాయి. ఒక ఛాయ్ తాగాలంటే రూ.130/- ఖర్చు చేయాల్సి వస్తుంది. ఒక సమోస బయట రూ.10/-లకు అమ్మితే, అక్కడ రూ.60/-లకు అమ్ముతున్నారు. వాటర్ బాటిల్ బయట రూ.20/-లకు అమ్మితే, అక్కడ రూ.60-లకు అమ్ముతున్నారు. రూ.10/- ఉన్నటువంటి పాప్‌కార్న్‌ని రూ.210/-కి అమ్ముతున్నారు. ఇలా అక్కడ అమ్ముతున్నటువంటి అనేక వస్తువులు 10 నుండి 20 శాతం అధిక ధరలకు అమ్ముతున్నారు.

ఒక భార్య, భర్త సినిమాకు వెళితే రూ.1000/- ఖర్చు చేయాల్సి వస్తుంది. అదేవిధంగా ఇద్దరు పిల్లలతో వెళితే కనీసం రూ.2,000/-లు ఖర్చు చేయాల్సి వస్తుంది. అలాంటి మల్టీప్లెక్స్‌లకు బాగా డబ్బులున్న వారు సినిమాకు వెళితే ఫరవాలేదు గానీ, మాములు మధ్య తరగతి ప్రజలు సినిమాలకు వెళ్లలేకపోతున్నారు.

ఈ రేట్ల విషయాన్ని తూనికలు, కొలతల అధికారుల దృష్టికి తీసుకుపోతే కొందరు అధికారులు ఈ అంశం మా పరిధిలోకి రాదని అంటున్నారు, కొందరు అధికారులు మా పరిధిలోకి వస్తుంది మేము మాట్లాడుతున్నామని అంటున్నారు. బయట ఉన్నటువంటి వస్తువుల రేట్లకి ఒకటి, రెండు శాతం అధికంగా తీసుకుంటే ఫరవాలేదు. కానీ, ఐదు నుండి పది శాతం ధరలు పెంచి అమ్మి ఆ థియేటర్లకు సామాన్య ప్రజలు వెళ్లకుండా చేయడమనేది మంచి పద్ధతి కాదు.

కాబట్టి, ఆ రేట్లు సబబుగా ఉంటేట్లు నిర్ధారించే విధంగా చర్యలు చేపట్టాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధంగా అద్భుతమైన మౌలిక వసతులు ఒక ఉన్నతమైన వర్గాలకే ఉపయోగపడే విధంగా కాకుండా ప్రజలందరికీ

ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు హైదరాబాద్ మహానగరంలోని మల్టిప్లెక్స్‌లలో తినుబండారాలు అధిక ధరలకు అమ్ముతున్నారని, ఆయొక్క ధరలను నియంత్రించాలని సూచించడం జరిగింది. సంబంధిత మంత్రివర్యులకు ఈ విషయాన్ని తెలియజేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

(c)**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రంథాలయ సంస్థలను నిర్వహిస్తుంది. జిల్లా గ్రంథాలయ సంస్థల్లో రెండు రకాలైన ఉద్యోగస్తులుంటారు. ఒకరేమో, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమించిన ప్రభుత్వ ఉద్యోగులుంటారు. మరొకరేమో, స్వయంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా నియామకం అయినటువంటి ఉద్యోగస్తులు ఉంటారు.

ప్రభుత్వం ద్వారా నియామకం అయినటువంటి ఉద్యోగస్తుల జీత భత్యాలన్నీ కూడా 010 హెడ్ క్రింద ట్రెజరీల ద్వారా చెల్లిస్తారు. కానీ, జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా నియామకం అయినటువంటి ఉద్యోగస్తుల జీత భత్యాలు మాత్రం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా చెల్లించబడుతుంది. గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా చెల్లించబడుతుందనే ఉద్దేశంతో, వారికి రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పిఆర్‌సి, డి.ఏ., గ్రాట్యుటీ, పెన్షన్ అన్నీ వర్తింపజేశారు. కానీ, పేమెంట్ మోడ్ మాత్రం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా పేమెంట్ అవుతోంది. కాబట్టి, లోకల్ బాడీలకు ఇస్తున్నట్లుగా గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా కాకుండా నేరుగా ట్రెజరీల ద్వారా 010 హెడ్ క్రింద వారి జీత భత్యాలు చెల్లించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఒక్క పైసా ఖర్చు లేకుండా, అవినీతికి ఆస్కారం లేనటువంటి రీతిగా ఉంటుంది. కాబట్టి, జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా నియామకం అవుతున్నటువంటి ఉద్యోగస్తుల జీత భత్యాలు 010 హెడ్ క్రింద ట్రెజరీల ద్వారా చెల్లించేవిధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, ప్రభుత్వ చీఫ్ విప్, శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా నియామకం అవుతున్నటువంటి ఉద్యోగస్తుల జీత భత్యాలు 010 హెడ్ క్రింద ట్రెజరీల ద్వారా చెల్లించాలనే ప్రతిపాదన తీసుకువచ్చారు. ఆ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

11.40 ఉ. d) **శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రంలో 17,200 రేషన్ షాపులు ఉన్నాయి. అందులో ఎస్సీలు, ఎస్టీలు, విడోస్, రిటైర్డ్ ఉద్యోగులు మరియు చాలా పేదవారు ఈ రేషన్ షాపులను నడుపుతున్నారు. డీలర్ల క్రింద పనిచేసేవారు దాదాపు 25,000 మంది హమాలీ, కాంటా పెట్టేవారు, లేబరర్స్ ఇలా ఎంతోమంది పనిచేస్తున్నారు. కాబట్టి వారికి ఎంప్లాయిమెంట్ దొరుకుతుండేది. ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత కేంద్రప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని రేషన్ షాపులో బియ్యం తప్ప సరుకులు సరఫరా చేయడం లేదు. అంతకుముందు బియ్యంతోపాటు గోధుమలు, చక్కెర, పామాయిలు, కిరసనాయిలు, పప్పు వంటి 9 రకాల సరుకులు ప్రభుత్వం పంపిణీ చేసేది. నేడు అలా కాకుండా కేవలం బియ్యం మాత్రమే ప్రభుత్వం ఇస్తోంది.

ప్రభుత్వం వారికి ఏదైతే కమీషన్ ఇచ్చిందో, ఆ కమీషన్ కూడా తక్కువగా ఉండటం వల్ల, బ్యాగ్స్‌లో కూడా ధర రాకపోవడం వల్ల కనీసం వారికి వచ్చే కిరాయి కూడా రావడం లేదు. ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు కూడా రాకపోవడంతో ఆ డీలర్లు స్ట్రైక్ చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం వారికి కమీషన్ పెంచి, మినీ సూపర్ బజార్ వంటివి ఏర్పాటు చేసి అందులో వాళ్లని నియమించి వేరే సరుకులు కూడా పంపిణీ చేసి, వారికి కమీషన్ వచ్చే విధంగా చేయాలి. కాబట్టి ఆ డీలర్లు స్ట్రైక్ చేయకుండా వారిని ఆదుకునే విధంగా ప్రభుత్వం ఏదైనా హామీ ఇచ్చినట్లయితే బాగుంటుంది.

డబ్బులు నేరుగా ఇస్తామని ప్రభుత్వం అంటోంది. అలా ఇవ్వడం వల్ల కొంతమంది గుడుంబా, చీప్ లిక్కర్ వంటివి త్రాగి చనిపోవడం వల్ల, అతని కుటుంబానికి జీవనాధారం లేకుండా పోతుంది. రేషన్ షాపులో ఆ సరుకులు ఇచ్చినట్లయితే వాటిని తీసుకొని వెళతాడు గాని డబ్బులు ఇవ్వడం వల్ల త్రాగుతాడు. కాబట్టి డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారానే వీరికి సరుకులు ఇవ్వాలి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సరుకులను డీలర్ల ద్వారానే పంపిణీ చేసి వారు స్ట్రైక్ చేయకుండా ఆదుకునేది. కాబట్టి ప్రభుత్వానికి మా సూచనలు

అందజేసి డీలర్లు స్ట్రైక్ చేయకుండా ఒక అప్పీల్ ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

**శ్రీ కడియం శ్రీహరిః–** అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ మహమ్మద్ అలీషబ్బీర్ గారు చౌకధరల దుకాణాల డీలర్లకు సంబంధించి కమీషన్ పెంచే ప్రస్తావన తీసుకువచ్చారు. సివిల్ సప్లైస్ మినిస్టర్ గారు చర్చలు జరుపుతున్నారు. తప్పకుండా ఈ విషయాన్ని సివిల్ సప్లైస్ మినిస్టర్ గారి దృష్టికి తీసుకు వెళతామని, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

**మిస్టర్ ఛైర్మన్ః–** టీ విరామం కొరకు సభను 15 నిమిషాలపాటు వాయిదా వేయడమైనది.

(టీ విరామం కొరకు సభను ఉదయం 11.45 గంటలకు వాయిదా వేయడం జరిగింది.)

12.20 మ. ('టీ' విరామానంతరం మధ్యాహ్నం గం.12.20 నిమిషాలకు సభ పునఃప్రారంభమయినది. గౌరవ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

## III. లఘు చర్చ

## "రాష్ట్రంలో గుడుంబా నిర్మూలన మరియు పునరావాస చర్యలు"

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః–** అధ్యక్షా, మొదట స్టేట్‌మెంట్ చదవడం జరుగుతుంది. కానీ చర్చను ప్రారంభించమంటే, అలాగే ప్రారంభిస్తాను.

"రాష్ట్రంలో గుడుంబా నిర్మూలన మరియు పునరావాస చర్యలు" అనే అంశంపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కొన్ని దశాబ్దాలుగా ముఖ్యంగా పేద వర్గాలు వేరే ఉపాధి అవకాశాలు లేక దీనిని ప్రధాన జీవనాధారంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. గత ప్రభుత్వాల హయాంలోగాని, మా హయాంలో గాని, ఎక్సైజ్ శాఖ గుడుంబా తయారు చేసే వారి మీద దాడులు నిర్వహించడం, కొంత వరకు కంట్రోలు చేయడం జరుగుతోంది. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత దీనిని ఒక ప్రత్యేకమైన అంశంగా భావించి గుడుంబా వ్యాపారాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పాన్ని నేను అభినందిస్తున్నాను.

అధ్యక్షా, గుడుంబా వ్యాపారం అంటే ఎక్కువగా గుర్తొచ్చే ప్రాంతం ధూల్‌పేట. ఆ ప్రాంతంలో ఎక్కువగా ఈ వ్యాపారం జరుగుతోంది. హైదరాబాదులోని ధూల్‌పేట ప్రాంతాలలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తులు, మరియు అక్కడ ఉన్న వ్యక్తులు గుడుంబా, గంజాయి వంటి పదార్థాలను అమ్మి జీవనాన్ని సాగిస్తున్నారు.

గుడుంబా నిర్మూలన కోసం అనేక చర్యలను చేపట్టారు. వీరు ఈ వ్యాపారాన్ని చేయకుండా ఉన్న వారికి ఏవిధమైన ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు? 2012వ సంవత్సరంలో 187కుటుంబాలకు, 2013వ సంవత్సరంలో 130 కుటుంబాలను పునరావాస ప్యాకేజీ క్రింద తీసుకున్నారు. కానీ వారికి ఆ ప్యాకేజీ సరిపోలేదు. ఒరిస్సా నుండి కొంత మంది వ్యక్తులను రప్పించి వారి చేత పది పేపర్ ప్లేట్ల తయారి యూనిట్లను ధూల్‌పేటలో ఏర్పాటు చేయించి వారిచే శిక్షణ ఇప్పించడం జరిగింది. అయితే వారు తయారు చేసిన వాటిని అమ్మడంలో కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన్నట్లుగా జనరల్ సర్వేలో తెలిసింది. "గుడుంబా తయారీని మేము మానివేస్తాం, కానీ మాకు వేరే ఆధారం లేదు. ఇదే మా జీవనాధారం. మాకు కల్పించే ఉపాధి మార్గాల ద్వారా వచ్చే సంపాదన సరిపోవడం లేదు. పాఠశాల ఫీజులు ఎక్కువగా ఉంటున్నాయి అంత ఫీజులు మేము కట్టుకోలేపోతున్నాము. ప్రభుత్వం కల్పించే ఉపాధి మార్గాలు మరింత ఆకర్షణీయంగా ఉండాలి" అని వారు కోరుతున్నారు.

జంటనగరాల్లోని తాడ్‌బన్, కిషన్‌భాగ్, మలక్‌పేట, డబీర్‌పూర్, ఉప్పుగూడ, పటేల్‌నగర్ మొదలగు ప్రాంతాలలో గుడుంబా వ్యాపారం జరుగుతోంది. అక్కడ spike toddy, satchets ద్వారా 'at the door step of the houses' ఇలాంటి వ్యాపారం జరుగుతోంది. Crackdown on gudumba and at the same time raising the sales of general liquor is going on simultaneously. తెలంగాణ ప్రభుత్వం కొత్త ఎక్సైజ్ పాలసీ ద్వారా అక్టోబర్ 1, 2017 నుండి దాదాపు రూ.15,000 కోట్ల ఆదాయం రావాలనే లక్ష్యంతో లిక్కర్ వ్యాపారాన్ని కొనసాగించాలను కుంటున్నారు. గుడుంబా వ్యాపారం వలన గానీ, దానిని సేవించడం వలన గానీ అనేక అనర్థాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం దీని మీద ఎక్కువగా శ్రద్ధ పెట్టి దీని నిర్మూలన కోసం అనేక చర్యలను చేపట్టింది దానిని నేను అభినందిస్తున్నాను. Towards curbing this gudumba business, దీని నిర్మూలన కోసం ఇంకా ఆకర్షణీయమైన పథకాలను చేబడితే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా జనరల్ సర్వే చేయించి వారు ఏం కోరుకుంటున్నారు, ఎటువంటి ఉపాధిని కల్పించాలి,

మార్కెటింగ్ ఏ విధంగా చేయాలి వంటి అంశాల మీద ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడితే బాగుంటుంది. ఇది మంచి వ్యాపారం కాదు, అనేక అనర్థాలకు దారి తీస్తోందని ఈ వ్యాపారం చేస్తున్న వారికి తెలియజేయాలి.

అదే విధంగా గుడుంబా వ్యాపారాన్ని కొనసాగకుండా ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా ఇంకా ఆదిలాబాద్, మహబూబ్ నగర్, తెంగాణలో దీనిని సేవించి మరణించినట్లుగా తెలుస్తోంది.. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అభినందిస్తూనే ఇంకా మంచి, ఆకర్షణీయమైన పథకాలను, కార్యక్రమాలను రూపొందించాలని కోరుతున్నాను. ఈ సభలో మంత్రులు ఉన్నారు కానీ ఎక్సైజ్ శాఖకు సంబంధించిన అధికారులు ఒక్కరూ కూడా లేరు. వారు ఉంటే మేము చెప్పేది రాసుకుంటారు. ఎక్కడెక్కడ లోపాలు ఉన్నాయో వారికి తెలుస్తోంది.

(ఆ సందర్భంలో అధికారులు గ్యాలరీలో ఉన్నారని కొంతమంది అధికార పక్ష సభ్యులు తెలిపారు.)

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:–** అధికారులు వారికి కేటాయించిన స్థలంలో కూర్చోవాలి కదా! గ్యాలరీలో కూర్చున్నారా? గుడుంబా ఎంత ప్రమాదమో, నకిలీ లిక్కర్ దందా కూడా అంతే ప్రమాదం.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, ఆఫీసర్స్ క్యాబిన్ సెక్రటరీలు కూర్చోవడానికి నిర్దేశించబడింది. అసిస్టెంట్ సెక్రటరీలు ఇతర అధికారులు గ్యాలరీలో కూర్చుంటారు. ఆఫీసర్స్ క్యాబిన్‌లో సెక్రటరీలు కనబడలేదు కాబట్టి, మా డెప్యూటీ లీడర్ గారు ఎక్సైజ్ అధికారులు లేరన్నారు. ప్రభుత్వానికి సంబంధించి ఇంత పెద్ద చర్చ జరుగుతున్నప్పుడు ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు లేరు. ఒకేరోజు రెండు చోట్ల ఒకటే సబ్జెక్ట్ మీద చర్చ జరగరాదని బిఏసీలో కూడా నిర్ణయించడం జరిగింది. శాసనసభలో ముఖ్యమంత్రిగారు ఉంటే అధికారులు కూడా అక్కడే ఉండిపోతున్నారు. ఇక్కడికి ఎవరూ రావడం లేదు మరియు కవరేజ్ కూడా కావడం లేదు. మొత్తం సభ్యులు ఉంటేనే ఆసక్తి పెరిగి సలహాలు, సూచనలు ఇవ్వాలనిపిస్తోంది.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:–** అధ్యక్షా, వారు చెప్పింది సమంజసమేగానీ, ఈ రోజు శాసన సభలో కూడా ఇదే సబ్జెక్ట్ మీద చర్చ కొనసాగుతోంది కాబట్టి, ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు కూడా అక్కడే ఉన్నారు. రేపు ఈ చర్చకు సంబంధించిన దాని మీద రిప్లై ఉంటుంది కాబట్టి, మీకు కావలసిన క్లారిఫికేషన్స్ అడగవచ్చని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఇక్కడికి క్రింది స్థాయి అధికారులు కూడా వచ్చారు.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** నిన్న రాత్రి వరకు ఏ సబ్జెక్ట్‌కు సంబంధించిన అంశం మీద చర్చ జరుగుతోందో తెలియదు. ఇప్పుడు కూడా ఇది పూర్తి అవుతోందా అంటే రేపు రిప్లై అని మీరు అంటేనే మాకు తెలుస్తోంది. మాకు శాసనసభ, పరిషత్తుల నుండి ఎటువంటి సమాచారం అందడం లేదు. బిఏసీ కమిటీలో ముఖ్యమంత్రిగారు ఒక అంశాన్ని రెండు సభలలో ఒకే రోజు చర్చించవద్దని అన్నారు. ఆనాడు తమరు కూడా అక్కడే ఉన్నారు. నేను ఆ రోజు ప్రత్యేకించి ఈ అంశం కూడా అడగడం జరిగింది. కనీసం రాబోయే రోజుల్లో అన్నా మాకు సమాచారం తెలియజేస్తే మేము దానికి సంబంధించిన నిపుణులతో చర్చించుకొని వస్తాము. అన్ని విషయాలు మాకు తెలియాలని లేదు కదా ! సభలో చర్చించే అంశానికి సంబంధించి మంచి సలహాలు, సూచనలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను తప్ప వేరే ఉద్దేశ్యంతో అనడం లేదు.

**శ్రీ తుమ్మల నాగేశ్వరావు:–** తమరు మంచి ఉద్దేశ్యంతోనే మాట్లాడారు. మీ సభ్యులు కూడా మంచిగా మాట్లాడారు. రేపటి నుండి రెండు సభలలో ఒకే అంశం మీద చర్చ జరగకుండా మరియు మంత్రులు, అధికారులు ఇక్కడ ఉండేటట్లుగా సెక్రటరీగారికి, చీఫ్ సెక్రటరీగారికి అందరికీ సమాచారం అందించడం జరిగింది. అసెంబ్లీ ప్రొసీడింగ్స్ కూడా ఒక రోజు ముందే వచ్చేటట్లు ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను.

12.40 మ. **శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, లఘు చర్చలో ఏ అంశం వస్తుందో మాకు కొంచెం ముందుగా తెలియజేసినట్లయితే, ఎక్స్‌పర్ట్స్‌తో మేము చర్చించుకుని, ఇక్కడ మంచి సలహాలు ఇవ్వడానికి అవకాశం ఏర్పడుతుంది. అన్ని అంశాలు మాకు తెలవాలని లేదు. అటువంటి వాటి గురించి తెలుసుకుని, సభకు పక్కా సమాచారంతో మేము రావడానికి వీలుంటుంది. మాకు వేరే ఉద్దేశ్యంగాని, విమర్శలు చేయాలని కాదు.

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:–** లేదు,లేదు. మీరు మంచి ఉద్దేశ్యంతోనే చెప్పారు. సమయం లేకపోయినా కూడా మీ సభ్యులు కూడా బాగా మాట్లాడారు. రేపట్నుంచి ఓవర్‌ల్యాప్ కాకుండా చూస్తాము. అక్కడ జరిగే అంశం ఇక్కడ జరగకుండా, ఇక్కడ చర్చించే అంశం అక్కడ చర్చ చేపట్టకుండా, మంత్రులు, అధికారులు అందరూ ఉండే

విధంగా సెక్రటరీగారికి, చీఫ్ సెక్రటరీగారికి చెబుతాము. రేపు అసెంబ్లీ ప్రొసీడింగ్స్ కూడా ఒక రోజు ముందే వచ్చే విధంగా ఏర్పాటు చేస్తాము.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డిః-** అధ్యక్షా, గౌరవ ఎల్ఓపిగారు మాట్లాడుతూ సబ్జెక్టు ఏది ఉంటుందో ముందుగా మాకు సమాచారం ఉండడం లేదు అన్నారు. ఆ రోజే బిఏసి సమావేశంలో మీరు అంశాల జాబితాను ఇవ్వండని మేము చాలా స్పష్టంగా చెప్పాము. బిజెపి, ఎంఐఎం వారు ఇచ్చారు కాని, కాంగ్రెస్‌వాళ్లు ఇవ్వలేదు కాబట్టి..

(అంతరాయం)

ఒక్క కాపీ కూడా ఇవ్వలేదు. నిన్న 30వ తారీఖున గౌరవ ఎల్ఓపిగారు ఒక జాబితాను మాకు ఇచ్చారు.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః-** అధ్యక్షా, నేను స్వయంగా నాలుగు కాపీలు ఇచ్చాను. కాని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన జాబితా అని దానిని పక్కన పడేశారేమో నాకు తెలియదు.

ఈ ఇల్లిసిట్ లిక్కర్ గురించి నేను ఇంతకు ముందే చెప్పాను. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ప్రభుత్వం మంచి అంశాన్ని చర్చకు చేపట్టింది. మేము స్వాగతిస్తున్నామని చెప్పిన తరువాత కూడా, మీరు ఆ కోణంలో ఆలోచించి, చర్యలు తీసుకునే ప్రయత్నం చెయ్యండి. మా ఎల్ఓపిగారు ఏమి చెప్పారో దాని గురించి మరింత లోతుగా ఆలోచించండి. ఆయన బాధ్యతాయుతంగా మంచి సూచనలు చేస్తారు. అధికార పార్టీ వారు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఇది మంచిది కాదు. ఒకవైపు గుడుంబా కంట్రోల్ గురించి చెబుతున్నాము. కాని లిక్కర్‌లో ఎంతవరకు కల్తీ జరుగుతున్నది, ఎన్ని ప్రాణాలకు ఇబ్బంది ఎదురవుతున్నది అనే అంశాల మీద ప్రభుత్వం ఎంత దృష్టి పెట్టిందనేది ముఖ్యం. కల్తీ మద్యం కూడా నేడు ప్రధాన సమస్యగా మారి, మీడియాలో విస్తృతంగా కథనాలు వెలువడుతున్నాయి. ఈ వ్యాపారం మాఫియా కంట్రోల్లోకి వెళ్లిపోయినట్లు వార్తలు వస్తున్నాయి.

పొరుగు రాష్ట్రాల నుండి నీరు, చక్కెర, రసాయనాలు కలిపి మద్యం కల్తీ చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. విదేశీ బ్రాండ్లకు లోకల్ టచ్ ఇస్తున్నారు. ఇదొక కుటీర పరిశ్రమగా మారిపోయిన నేపథ్యం అధ్యక్షా. ఇది ఎక్కడికి దారి తీస్తుంది? ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఓ.కే. సిగరెట్ స్మోకింగ్ ఈజ్ ఇన్‌జ్యూరియస్ టు హెల్త్ .. అని సిగరెట్ పెట్టెల మీద ఉంటుంది. అలాగే ఒక పక్క గుడుంబా కంట్రోల్ చేస్తూనే, మరొకవైపు ప్రజల ప్రాణాలు తీస్తున్నది. But at the same time ప్రస్తుత లిక్కర్ పాలసీ ప్రకారం అధికారులు నిబంధనలు ఖచ్చితంగా అమలు చేస్తున్నారా అని చూసే మానిటరింగ్ మెకానిజం ఎక్కడుంది? నాకున్న సమాచారం ప్రకారం కల్తీ పెద్ద ఎత్తున జరుగుతున్నది. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన మాఫియా చేతుల్లోకి వెళ్లిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం దయచేసి దానిపైన కూడా దృష్టి పెట్టాలని చెబుతున్నాను.

నగరంలో ఈ మధ్య events ఎక్కువగా జరుగుతున్నాయి. వారు పర్మిషన్ తీసుకోకుండా, ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఎక్సైజ్ పాలసీ ప్రకారం అలాంటి events నిర్వహించాలంటే బెవరేజ్ కార్పొరేషన్ నుండి అనుమతి తీసుకోవాలి. కాని కొన్ని వందలు, వేల సంఖ్యలో events జరుగుతున్నాయి. సంవత్సరంలో లక్షన్నర పైన వివాహ వేడుకలు నగరంలో భారీ ఎత్తున జరుగుతున్నాయి. కొన్ని వేల సంఖ్యలో మ్యారేజి హాల్స్ ఉన్నాయి. ముందు Event Management కొరకు ఎక్సైజ్ శాఖ అనుమతి జారీ చేయవలసి ఉంటుంది. ఎక్సైజ్ శాఖ సరుకుని బేవరేజ్ కార్పొరేషన్ నుండి తీసుకోవాలి. ఇటీవల ఎక్సైజ్‌శాఖ వాళ్లే సొంతంగా నిర్ణయాలు తీసుకుని, వాళ్లే రూల్స్ ఫ్రేమ్ చేసుకుని, నిర్వాహకులు నేరుగా వైన్ షాపుల్లో కొనుక్కోవచ్చని పర్మిషన్ ఇస్తున్నారు. నేను దీని మీద సమగ్ర దర్యాప్తు కోరుతున్నాను

అధ్యక్షా! ఎందుకంటే రూ.100కోట్ల పైన ఎక్సైజ్‌శాఖకు దీని మూలంగా నష్టం వాటిల్లింది. మీరు వెరిఫై చెయ్యండి. సమగ్ర దర్యాప్తు చేయించండి. విజిలెన్సుతో విచారణ జరిపించండి. అసలు ఎక్సైజ్ పాలసీ ఎందుకు డీవియేట్ అయింది? బేవరేజ్ కార్పొరేషన్ ద్వారా తీసుకోవలసిన మెటీరియల్‌ని వాళ్లు వైన్‌షాపుల నుండి కొనుగోలు చేసుకునేలా 5% కమీషన్ కొరకో, లేదా ఇంకొక రకంగానో ఆశపడి చేశారు. దీనిగురించి ప్రశ్నిస్తూ అకౌంటెంట్ జనరల్ ఫిబ్రవరిలో డిపార్టుమెంటుకి ఒక లెటర్ రాయడం జరిగింది. ఆ లేఖను కూడా వీళ్లు బయటకు రానివ్వడం లేదు. ఒక అకౌంటెంట్ జనరల్ స్థాయిలో రాసిన లెటర్ మీద చర్యలు లేవు. దానిని బయటపెట్టాల్సిందిగా ఈ సభ ద్వారా నేను డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే ఒక వైపు స్వంత నిబంధనలు చేసుకోవడం గురించి ఏజి సీరియస్‌గా పరిగణించి ఆ లెటర్ రాయడం జరిగింది. నగరంలో 15,000 పైగా ఫంక్షన్ హాల్స్, 200 క్లబ్బులు, 500 బాంక్వెట్‌హాల్స్ ఉన్నాయి. జిహెచ్‌ఎంసి రికార్డు ప్రకారం నగరంలో ఏటా లక్షన్నరకు పైగా వివాహ

వేడుకలు నిర్వహింపబడుతున్నాయి. అటువంటి సందర్భాలలో బేవరేజ్ కార్పొరేషన్ నుండి మాత్రమే మద్యం కొనుగోలు చేయాలి. అలా కాకుండా ఏం జరుగుతుందో, ఏం మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతుందో, I am sorry to say. I am not blaming all officials. మొత్తానికి ఎక్కడో కొంత hidden agendaతో ఈ కార్యక్రమం జరుగుతున్నది.

2014-15, 2015-16 సంవత్సరాలలో ఎన్ని పర్మిట్లు, లైసెన్సులు మంజూరు చేశారు ? ఆ రకంగా ఎంత లైసెన్సు ఫీజు వసూలు చేశారు?ఆ వసూళ్ల వివరాలు పంపించమని ఫిబ్రవరి నెలలోనే అకౌంటెంట్ జనరల్ లెటర్ రాయడం జరిగింది. ఆ లెటర్ ఎటుపోయింది? ఆ కాపీని బయటపెట్టవలసిందిగా తమరి ద్వారా నేను అడుగుతున్నాను. రేపు మంత్రిగారు చేప్పే సమాధానంలో ఆ లెటర్‌తో సహా వివరాలు చెప్పాలని కోరుకుంటున్నాను. Event Organisers దగ్గర నుండి 15% privilege fees వసూలు చేయాలి. కల్తీ మద్యం వ్యవహారం ఒక వైపు, నకిలీ లైసెన్సులు మరొక వైపు, నిబంధనలను తుంగలో తొక్కడం మరొకవైపు ఈ రకంగా అనేక అక్రమాలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున రసాయనాలు మిక్స్ చేస్తూ, షాంపు పౌడర్ ద్వారా బీరు తయారు చేస్తున్న సంఘటనలు. వీటన్నింటినీ నియంత్రించాలి. గుడుంబా కాన్సెప్ట్‌ని ఏ విధంగానైతే సీరియస్‌గా తీసుకున్నారో, అంతకంటే సీరియస్‌గా ఈ కల్తీని తీసుకోవాలి. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశం ఇది. కేవలం రూ.15,000కోట్ల ఆదాయం రాష్ట్రానికి సమకూరుతుందని ఈ ఎక్సైజ్ విధానంతో ప్రజల ప్రాణాలతో ఆడుకోవద్దని చెప్పి ఈ సందర్భంగా నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఈ సందర్భంగా మేము ప్రభుత్వానికి మనవి చేసేది ఒక మానిటరింగ్ మెకానిజం, కంట్రోలింగ్ మెకానిజం ఉండాల్సినటువంటి అవసరం ఉంది. లేకపోతే చాలా అనర్థాలు జరుగుతాయి. తరువాత మరొక అంశం ఏమిటంటే 21 సంవత్సరాల వయసు దాటిన వారికే లిక్కర్ అమ్మవలసి ఉంటుంది. ఈ మధ్య TGIF అని.. అంటే Thank God, it is Friday అనే ఒక పబ్బులో శ్రావిలాస్ అనే ఒక వ్యక్తి మద్యం సేవించి, పెద్ద ప్రమాదానికి కారకుడైనాడు. అదే రమ్య కేసు. ఈ మధ్య చాలా పాపులర్ అయింది. అప్పుడు ఆ పబ్బుని సీజ్‌చేస్తే, ఎక్సైజ్‌శాఖ కోర్టులో ఆ కేసుని సరిగ్గా డీల్‌చేయలేక, దాన్ని ఛాలెంజ్‌చేయక, అదే పబ్బుని మళ్లీ ఓపెన్‌చేసుకున్నారు. బంజారా హిల్స్, రోడ్ నెం. 3లో పదహారు నెలల క్రితం రమ్య అనే బాలిక ట్రాజిక్ డెత్ గురించి, ఆ పాప కుటుంబానికి చెందిన మరొక ఇద్దరు కూడా చనిపోవడం అందరికీ తెలిసిన విషయమే. కేవలం లక్షరూపాయల పెనాల్టీ కట్టి, వాళ్లు ఆ పబ్బుని ఓపెన్ చేసుకున్నారు. ఈ విధంగా అనేక అనర్థాలు జరుగుతున్నాయి. ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ యాక్ట్ డీవియేషన్ జరుగుతున్నది. పబ్బుల మీద కంట్రోల్ లేదు, క్లబ్బుల మీద కంట్రోల్ లేదు. ఇల్లిసిట్ లిక్కర్ మీద కంట్రోల్ లేదు. ఇతర రాష్ట్రాలనుండి వస్తున్న మాఫియా మీద కంట్రోల్ లేదు. కాబట్టి గుడుంబాని ఎంత సీరియస్‌గా కంట్రోల్ చేస్తున్నారో, దీనిని కూడా అంతే సీరియస్‌గా తీసుకుని, కంట్రోల్ చేయవలసిన అవసరం ఉంది.

అంతేకాకుండా Extra Nutritional Alcohol పేరుతో పెద్ద ఎత్తున కల్తీ మద్యం చలామణి అవుతున్నది. అందులో చెరకు మొలాసిస్‌కి బదులు గ్రెయిన్‌తో వచ్చే మొలాసిస్‌ని మిక్స్ చేసి నిబంధనల ప్రకారం 42.8 ఉండాల్సిన దానిని తుంగలో తొక్కుతున్నారు. సిరంజితో నకిలి దాన్ని బాటిల్‌లో నింపుతున్నారు. ప్రీమియర్ బ్రాండెడ్‌లో ఇలాంటి పరిస్థితి జరుగుతున్నది. ప్రభుత్వం దగ్గర చెక్ లేదు, మెకానిజం లేదు, కంట్రోల్ లేదు, దాడులు నామ మాత్రం. కేసులు లేవు. ఒకరి పేరు మీద మరొకరు నడుపుతుంటారు. విజయవాడ బార్డర్‌లో, ఖమ్మం బార్డర్‌లో, ఆంధ్రప్రదేశ్ బార్డర్‌లో ఈ రకంగా ఉంది అధ్యక్షా.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, లఘు చర్చ గుడుంబా గురించి..

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:–** అయ్యా, గుడుంబా లీడ్స్ టు మద్యం. చీఫ్ విప్‌గారు ఏం మాట్లాడమంటే అది మాట్లాడే పరిస్థితుల్లో నేను లేను. గుడుంబా సబ్జెక్టే. గుడుంబా లిక్కర్ కాదా? అది ఇల్లిసిట్ లిక్కర్ కాదా? నేను చెప్పేది ఇల్లిసిట్ లిక్కర్ గురించే. ప్రభుత్వానికి వచ్చే వేల కోట్ల ఆదాయం పోతుంది. ఏజి రాసిన లెటర్‌కి దిక్కు లేదు. బోర్డర్‌లో పెద్ద ఎత్తున దందా జరుగుతుంది. పబ్బుల్లో కంట్రోల్ లేదు. 21 సంవత్సరాలలోపు వారిని ఎట్లా అనుమతిస్తారు? రమ్య కేసు జరిగింది. అందుకు కారణమైన ఆ పబ్బు ఎట్లా ఓపెన్ అయ్యింది? ఇలాంటివన్నీ పకడ్బందీగా చేయవలసిన అవసరం ఉంది. వాస్తవాలు ఉంటేనే నేను మాట్లాడతాను. లేకపోతే సబ్జెక్టు టచ్చే చెయ్యను. ఏది ఏమైనా నేను ఈ రోజు లేవనెత్తిన అంశాలన్నింటి మీద సమగ్ర దర్యాప్తు చేయవలసిన అవసరం ఉంది.

గుడుంబాని అరికడుతున్నప్పుడు, ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు, మహిళలు కోరుకుంటున్నప్పుడు పాక్షిక మద్య నిషేధం ఎందుకు చెయ్యరు అధ్యక్షా? ఈ పెద్దల సభద్వారా I am proposing, I am requesting and I am appealing to the Government of Telangana to initiate partial Prohibition. మనకు ఇతరత్రా ఎన్నో వనరులు ఉన్నాయి. విలువైన ప్రభుత్వ భూములు కబ్జా అయినాయి. కాకతీయ చెరువుల భూములు కబ్జా అయినాయి. వాటిని అమ్మితేనే వేల, లక్షల కోట్లు వచ్చే పరిస్థితి ఉంది. కాబట్టి పాక్షిక మద్య నిషేధం చేసే అవకాశాన్ని పరిశీలించండి. ఒక వైపు గుడుంబాను కంట్రోల్ చేశారు. అలాగే దీనిని ఒక ట్రయల్ బేసిస్‌లో మొదలుపెడితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది, సమాజం బాగుపడుతుంది. అనేక అంశాల్లో భారతదేశంలో మేమే ఆదర్శం అని చెప్పుకుంటారు. దీనిలో కూడా ప్రభుత్వం చెప్పుకునే అవకాశం ఉంది. మేము కూడా కలిసి వస్తాము. పాక్షికంగా మద్య నిషేధం చేసే ఆలోచన చెయ్యాలి. సంపూర్ణ మద్య నిషేధానికి ఇది తొలి అడుగుగా భావిద్దాం. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ వారు డ్రగ్స్ కేసులో చాలా హడావుడి చేశారు. జరిగే కార్యక్రమాలన్నీ జరిగిపోతున్నాయి. టోటల్‌గా ఎక్సైజ్ చట్టానికి వర్తించే నియమనిబంధనల్ని పాటించడం లేదు.

మా అరవిందనగర్ కాలనీలో ఒక బార్, పాఠశాల పక్కనే ఉంది. అక్కడ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. కొత్త ఎక్సైజ్ పాలసీలో సంపాదనే ధ్యేయంగా కనబడుతున్నది. స్థానిక ప్రజలు ధర్నా చేస్తే, డీలర్లు బెదిరిస్తున్నారు. ప్రైవేట్ సైన్యాన్ని పెట్టి, కొట్టించే పరిస్థితి వచ్చింది. ఆదాయంతో పాటు, కంట్రోలింగ్ మెకానిజం కూడా చూడండి. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం చేయవలసిన అవసరం ఉంది. పాక్షిక మద్య నిషేధం చేయవలసిన అవసరం ఉందని చెబుతూ, గుడుంబా ఎరాడికేషన్‌లో పునరావాసం కూడా పెద్ద ఎత్తున చెయ్యండి, ఉపాధి కోల్పోయిన వారిని ఆ రకంగా ఆదుకోండని కోరుకుంటూ ఈ యొక్క అవకాశం ఇచ్చినందుకు తమరికి కృతజ్ఞతలు.

**శ్రీ ఎన్. రామచంద్రరావు:–** అధ్యక్షా, మొదటగా నాకు ఈ అంశం పైన మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. గుడుంబా అనే పదార్థం సమాజానికి హానికరంగా మనం భావిస్తుంటాము. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో అనేక కుటుంబాలు దీనిని ఉపాధిగా చేసుకుని, చట్ట విరుద్ధ కార్యక్రమాలు చేస్తూ, గుడుంబా అమ్మకం ద్వారా వారి జీవనోపాధి పొందుతున్నారు. ప్రజలు చాలా మంది ఈ గుడుంబాకు అలవాటుపడి, బానిసలై, వారి ఆరోగ్యాలను పాడుచేసుకోవడం మనం చూస్తుంటాము.

ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో ముఖ్యమంత్రిగారు వరంగల్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతుంటే కొందరు మహిళలు వచ్చి, వారి భర్తలు గుడుంబా తాగి చనిపోయారని చెప్పడం వలన, ముఖ్యమంత్రిగారు స్పందించి ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. దీనిని బట్టి మనకు అర్థమయ్యేది ఏమిటంటే మహిళలు కూడా ఈ గుడుంబా బాధితులుగా మారుతున్నారు. మరి ఏ మహిళల కొరకైతే ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదో, అటువంటి మహిళలు దీనికి బలవుతున్నారంటే చాలా బాధాకరం. కాబట్టి గుడుంబారహిత రాష్ట్రం చెయ్యాలనే ఆలోచన ఏదైతే ఉందో అది తప్పకుండా అభినందనీయం.

ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కొత్తది ఏమీ కాదు. గతంలో కూడా ఈ దిశగా ప్రయత్నాలు జరిగినాయి. మన నగరంలో పాతబస్తీలో ఉన్న ధూల్‌పేటలో ఎన్నో కుటుంబాలు, కొన్ని కులాలు, ముఖ్యంగా లోథి ఠాకూర్, మోచిలు దీనిని కులవృత్తులుగా భావించేవారు. దాదాపు 4వేల కుటుంబాలు ఈ గుడుంబా మీద ఆధారపడి ఉన్నాయి. నేను న్యాయవాదిని కాబట్టి ఆ రోజుల్లో నేను ఇలాంటి కేసులు ఎన్నో చేశాను. ఎంతోమంది బీదవాళ్లు దీనిమీద ఆధారపడి ఉన్నారు. వారిని ఈ వృత్తినుండి బయటకు తీసుకురావాలి. ఇటువంటి చట్టవిరుద్ధమైన పనులు చేస్తే ఒక పక్క వారికి కష్టము, నష్టము కలగడమే కాకుండా, మరో పక్క సమాజానికి కూడా నష్టమని చెప్పి, కౌన్సిలింగ్ ద్వారా వారిని మార్చవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మా భారతీయ జనతా పార్టీ తప్పకుండా స్వాగతిస్తుంది. ఈ రోజు వారికి ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉంది.

ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం దాదాపు రూ.216కోట్లు వారి పునరావాసానికి ఖర్చుపెట్టినట్లు చెప్పారు. వారు మళ్లీ ఆ వృత్తి జోలికి పోకుండా స్వయం ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉంది. మన హైదరాబాద్ నగరంలోనే కాకుండా, వరంగల్‌లోనే ముఖ్యమంత్రిగారికి మహిళలు ఇటువంటి రిప్రజంటేషన్ ఇచ్చారంటే పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చు. ఆదిలాబాద్‌తో పాటు అనేక గ్రామీణ ప్రాంతాలలో ఇటువంటివాటిని ఐడెంటిఫై చేయడం జరిగిందని నోట్‌లో చెప్పారు.

ఈ రోజు మనందరం గుడుంబారహిత రాష్ట్రాన్ని కోరుతున్నావము. ఎందుకంటే బంగారు తెలంగాణ సాధించాలంటే సమాజం బాగుండాలి. అందరూ సంతోషంగా ఉండాలి. ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేసే ఈ గుడుంబాని అరికట్టవలసి ఉంది. మన రాజ్యాంగంలో Directive Principles of State Policyలో Art.47 క్రింద ఈ విధంగా చెప్పబడి ఉంది.

"Duty of the State to raise the level of nutrition and the standard of living and to improve public health: The State shall regard the raising of the level of nutrition and the standard of living of its people in the improvement of public health as among its primary duties and, in particular, the State shall endeavour to bring about prohibition of the consumption except for medicinal purposes of intoxicating drinks and of drugs which are injurious to health."

కాబట్టి ఈ ప్రొహిబిషన్ అనేది తప్పకుండా రావలసిన అవసరం ఉంది. మత్తు పదార్థాలను రాష్ట్రంలో అరికట్టవలసి ఉంది. ఇందాక మిత్రుడు సుధాకర్‌రెడ్డిగారు చెప్పినట్లు మద్యం పాలసీ వలన ప్రభుత్వానికి ఆదాయం వస్తే రావచ్చు. కాని దాని వలన జరిగే నష్టం గురించి కూడా కొంత ఆలోచన చెయ్యాలి. మొన్నటి వరకు రాత్రి 10 గంటల వరకు వైన్ షాపులు తెరచి ఉండేవి. కాని నేడు 11 గంటల వరకు తెరచి ఉంచుతున్నారు. అంటే లిక్కర్ సేల్స్ పెంచి, ప్రజలకు దాన్ని అలవాటు చేసే ప్రయత్నం చేస్తున్నారా? Is it not against the Directive Principles of State Policy? అని ఈ రోజు ప్రభుత్వాన్ని ప్రజలు కూడా ప్రశ్నిస్తున్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. డ్రంకెన్ డ్రైవ్ కేసులు బుక్ అవుతున్నాయి. గుడుంబాని బంద్ చేశారు. కాని దాన్ని చీప్ లిక్కర్‌తో రిప్లేస్‌మెంట్ చేశారు. ఈ రోజు కూలివాళ్లు వైన్ షాపుల ముందు బ్యాంకు ఏటియంల ముందు క్యూ కట్టినట్లు లైన్ కడుతున్నారు.

1.00 ప. ఒకవైపు గుడుంబా నిర్మూలన చేస్తూ మరొకవైపు మత్తు పదార్థాన్ని అమ్మే ప్రయత్నం చేస్తే పబ్లిక్ హెల్త్ ఏమవుతుందో ఒకసారి ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. మత్తు పదార్థాలైన గుడుంబా, చీప్ లిక్కర్, గంజాయి, డ్రగ్స్ నుండి రాబోయే తరాన్ని కాపాడవలసిన బాధ్యత సమాజానికి, ప్రభుత్వానికి ఉంది. ప్రభుత్వం ఎక్కువ ఆదాయం కోసం లిక్కర్ పాలసీని లిబరలైజ్ చేసేశారు. రెసిడెన్షియల్ ఏరియాస్‌లో లిక్కర్ షాపులకు అనుమతులు ఇస్తున్నారు. ఫ్లాట్స్ ప్రక్కన లిక్కర్ షాపులు పెట్టి మహిళలను గందరగోళానికి గురి చేస్తున్నారు. నాకు ఒక రెప్రజెంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. మా ఇంటి ప్రక్కన వైన్ షాపు వచ్చిందని చెబుతున్నారు. స్టేట్ హైవేస్, నేషనల్ హైవేస్‌లో వైన్ షాపులు ఉండకూడదని సుప్రీంకోర్టు బాలు కేసులో ఇచ్చిన డైరెక్షన్స్‌ని ఎంత వరకు పట్టించుకుంటున్నారో ఒకసారి గుర్తించాలి. స్టేట్ హైవేస్, నేషనల్ హైవేస్‌లో మద్యం షాపులు ఉండకూడదని చెప్పినా అవి మనకు కనిపిస్తూనే ఉన్నాయి. మద్యం సేవించి వాహనాలు నడపడం మూలంగా ప్రతిరోజూ ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. మద్యం అమ్మకాలు పెరిగి, క్లబ్బులు, పబ్బులు అధికంగా ఉన్న రాష్ట్రం కాకూడదు తెలంగాణ. ఇక్కడ మన యువకులకు సరైన మార్గదర్శకత్వం ఉండాలి.

సామాజిక ఆరోగ్యం గురించి ఆలోచించవలసిన అవసరం ఉంది. గుడుంబాతోబాటు ఇతర మత్తు పదార్థాలను అరికట్టవలసిన అవసరం ఉంది. It is a social evil. ఎక్సైజ్ డిపార్టుమెంటు దీనిపై సరైన రీతిలో యాక్షన్ తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారు ఆదాయం కోసం ఎదురు చూడకూడదు. ఆదాయానికి బదులు ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించాలి. రాష్ట్రంలో మనకు కావలసింది ప్రజల ఆరోగ్యమే కానీ ప్రభుత్వానికి ఆదాయం కాదు. గుడుంబా రహిత రాష్ట్రంలో తప్పకుండా ప్రతిపక్షంగా ఈ రాష్ట్ర ప్రభుత్వంతో మేము ఉంటాం. అయితే వీరు అమలు చేస్తున్నటువంటి మద్యం పాలసీ ఏదైతే ఉందో దాని విషయంలో కేరళ మోడల్‌ని అడాప్ట్ చేస్తే లిమిటెడ్ సేల్ ఆఫ్ లిక్కర్ ఉంటుంది, లిమిటెడ్ అవర్స్ సేల్ ఉంటుంది. దాంతో పబ్లిక్ హెల్త్ బాగు పడే అవకాశం ఉంది. మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారికి కౌన్సిలింగ్ చేయవలసిన అవసరం ఉంది. డ్రంకెన్ డ్రైవ్‌కి సంబంధించి చేపడుతున్న కార్యక్రమాలు పెంచవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రమాదాలు పెరుగుతున్నాయి. వీటన్నింటినీ అరికట్టాలంటే ప్రభుత్వం లిక్కర్ పాలసీని మార్చుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తూ, మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందులకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ కడియం శ్రీహరి:-** సార్, తమరు ఈరోజు గుడుంబా తయారీ, గుడుంబా నిర్మూలనపై లఘు చర్చకు అవకాశం ఇచ్చారు. ఈ అంశంపై గౌరవ సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డిగారు, రామచంద్రరావు గారు మాట్లాడారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ప్రత్యేకించి గిరిజన, ఆదివాసి కుటుంబాలలో ఈ గుడుంబా ఏ రకంగా విషాదాన్ని నింపుతోంది, వాళ్ల ఆరోగ్యాలు ఏరకంగా చెడిపోతున్నాయి, ఏరకంగా వాళ్ల కుటుంబాలు ఆగమవుతున్నాయనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈ గుడుంబా తయారీని అరికట్టాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకొని, దానికి సంబంధించి ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసి, తెలంగాణాలో అప్పుడున్న పది జిల్లాలు, ఇప్పుడున్న 31 జిల్లాలలో గుడుంబా తయారు చేయడం కానీ, విక్రయించడం కానీ అరికట్టడం జరిగింది. దానిపై ఫర్దర్‌గా ఇంకా ఏరకంగా చేస్తే బాగుంటుంది, దాని మూలంగా ఎఫెక్ట్ అయిన కుటుంబాలకు ఏరకంగా ప్రభుత్వపరంగా సహాయం చేస్తే బాగుంటుందనే విషయంపై సూచనలు చేస్తారని నేను ఆశించాను. కానీ సుధాకర్ రెడ్డి గారు, రామచంద్రరావు గారు .. ఇద్దరూ కూడా మద్యం పాలసీ మీద మాట్లాడుతున్నారు. Liquor policy is an entirely different subject. దీంతో చూసినపుడు అది వేరే సబ్జెక్టు. కాబట్టి తమరు బిజినెస్‌ను రెగ్యులేట్ చేయాలని కోరుతున్నాను. గుడుంబాకు సంబంధించిన అంశంపై చర్చ జరుగుతోంది. ఒకవేళ మద్యం పాలసీ మీద చర్చించాలనుకుంటే గౌరవ సభ్యులు తమరికి విజ్ఞప్తి చేస్తే, తమరి ఆదేశానుసారం దానికి రిప్లై ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. Kindly regulate the business.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, క్లారిఫికేషన్. గౌరవ సభ్యులు సుధాకర్ రెడ్డి గారు, బిజెపి ఫ్లోర్ లీడర్ రామచంద్రరావు గారు మాట్లాడిన దాంట్లో తేడా ఏమీ లేదు. గుడుంబాను నిషేధించినందుకు అందరూ హర్షిస్తున్నారు. ఎవ్వరూ కాదనడం లేదు. దాని స్థానంలో చీప్ లిక్కర్‌ని తీసుకొచ్చారు. There is no difference between them. చీప్ లిక్కరంటే అఫీషియల్ అయిపోయింది, గుడుంబా నాన్ అఫీషియల్ అయింది. ఇప్పుడు అఫీషియల్‌గా ఉదయం 9.00 గంటలకు వైన్ షాపులను ఓపెన్ చేయిస్తున్నారు. గతంలో ఉదయం 10, 11గంటలకు తెరిచేవాళ్లు. వీరు ఆ విధంగా 9గంటలకు ఓపెన్ చేయడం వల్ల పనికి పోయే వాళ్లంతా ఎటియం సెంటర్లకు పోయినట్లుగా ఆ షాపులకు పోతున్నారు. అందుకే దీనికి లింకు ఉందని చెబుతున్నాం. గుడుంబా గురించి మాట్లాడుతున్నపుడు చీప్ లిక్కర్ గురించి చెప్పకపోతే సబ్జెక్టు పూర్తి కాదు. గుడుంబ అన్ అఫీషియల్ అయింది, ఇప్పుడు వీరు చీప్ లిక్కర్‌కి అఫీషియల్‌గానే పర్మిషన్స్ ఇచ్చేశారు. ఎంతైనా తాగండిరా భాయ్, షాపులకు వెళ్లండి, చీప్ లిక్కర్ తాగండి, గవర్నమెంటుకి రెవెన్యూ ఇవ్వండని అంటున్నారు.

**శ్రీ కడియం శ్రీహరి:–** అధ్యక్షా, యల్ఓపి గారు మాట్లాడుతుంటే అప్పుడప్పుడు నాకు కొంచెం ఆశ్చర్యం కలుగుతుంది. షబ్బీర్ గారూ, మీరు కూడా గతంలో ప్రభుత్వంలో ఉన్నారు, మీరు కూడా మినిస్టర్‌గా పని చేశారు. గవర్నమెంటు ఎలా నడుస్తుంది, గవర్నమెంటు ఏమి చేస్తుంది, ఎలా పాలసీలు చేస్తుంది, ఆదాయం ఎలా వస్తుంది తదితర విషయాలన్నీ మీకు తెలుసు. దీంట్లోకి పోతే గత ప్రభుత్వాల గురించి ఎందుకు మాట్లాడుతున్నారని అంటారు. ఎందుకు గుడుంబా ఈవిధంగా విచ్చలవిడిగా తండాలు, ఆదివాసి గూడేలలో ఏరులై పారింది, దాన్ని ఎందుకు అరికట్టలేదు, ఎందుకు ఆ కుటుంబాలు ఆగమయ్యాయో చర్చిద్దామంటే మాకేమి అభ్యంతరం లేదు. ఆ వివరాల్లోకి వెళ్లకుండా ప్రస్తుతం ఈ అంశం మీద మాట్లాడుకుందాం. నేను ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన వాణ్ణి. ఇప్పుడు మహబూబాబాద్ కొత్తగా ఏర్పడిన జిల్లా . కేవలం గిరిజనులు, ఆదివాసీలు ఉండే జిల్లా. ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. ఆ ప్రాంతంలో గుడుంబా బారిన పడి అనేకమంది చనిపోయారు.

30 సంవత్సరాలు నిండకుండానే అనేక మంది మహిళలు వితంతువులు అయ్యే పరిస్థితి వచ్చింది. వీళ్లందరికీ మనం ఈరోజు విడో పెన్షన్స్ కూడా ఇస్తున్నాం. అలాంటి పరిస్థితి నుంచి ఈరోజు వరంగల్ జిల్లాలో నూటికి నూరు శాతం గుడుంబాను నిర్మూలించగలిగాము. గతంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌గా మేడమ్ కరుణగారు ఉన్నారు. ఆమె, మేము అందరమూ కలిసి దాదాపు 98 శాతం వరకు గుడుంబాను అరికట్ట గలిగాము. ఎక్కడైనా ఒకటి, రెండు శాతం ఉండే ఉండవచ్చు. నూటికి నూరు శాతం నిర్మూలించడానికి అందరమూ కలిసి కృషి చేశాం. అధికార యంత్రాంగం కావచ్చు, ప్రజల భాగస్వామ్యం కావచ్చు, అదే విధంగా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం కావచ్చు, అందరమూ కలిసి చేశాం. ఇప్పటికీ ఎక్కడైనా ఇంకా ఉంటే వాటిని ఎలా అరికట్టాలి, ఈ గుడుంబా బారిన పడిన కుటుంబాలు నిలదొక్కుకునేలా ప్రభుత్వం ఏరకంగా సహాయం చేయాలనే విషయంపై సూచనలు చేస్తే బాగుంటుందని తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

**శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి (స్థానిక సంస్థలు – మహబూబ్‌నగర్):–** అధ్యక్షా, గుడుంబా నిషేధంపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు

ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గుడుంబా రహిత రాష్ట్రంగా తెలంగాణాను చూడాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఏదైతే ఆశించారో దానికి అనుగుణంగా ఇప్పుడు జరుగుతోంది. కొన్ని విషయాలు చర్చకు వచ్చినపుడు గతంతో పోల్చుకోవలసిన అవసరం ఉంది. గతంలో తండాలు, గ్రామాలు, నగరాలు, పట్టణాలు, ప్రతిచోటా ఈ గుడుంబా బట్టీలు పెట్టి తయారు చేయడం, ముఖ్యంగా తండాలలో ఏరులై పారింది. దాంతో వాళ్ల ఆరోగ్యం పాడైంది. వాళ్ల నాడీ వ్యవస్థ దెబ్బతిన్నది. ఎందుకు ఆ పరిస్థితి వచ్చింది? నేను ఆ వివరాల్లోకి వెళ్లడం లేదు. వాళ్ల ఆరోగ్యాన్ని కాపాడాలని, గుడుంబా లేకుంటే ఆరోగ్యంగా ఉంటారని భావించి టిఆర్ఎస్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకోవడం జరిగింది. ఎంతోమంది మహిళలు వితంతువులు అయ్యారు. ఎందుకయ్యారంటే, 22 సంవత్సరాలు/ 23సంవత్సరాలకు వివాహాలు చేసుకున్న వ్యక్తులు ఈ గుడుంబాకి అడిక్ట్అయి ఆరోగ్యాన్ని పాడుచేసుకొని ప్రాణాలు వదలడంతో వారి భార్యలు వితంతువులు కావడం, వాళ్లంతా ఇక మేమెందుకు బతకాలనే ఆలోచన చేయడం, వాళ్లకు పిల్లలుంటే చదివించుకోలేని పరిస్థితి.. ఆవిధంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కొంత మంది తాగి రోడ్ల మీద వాహనాలకు అడ్డంగా వచ్చి, ఉక్కిరి బిక్కిరై ప్రాణాలు పోగొట్టుకున్న పరిస్థితి ఉంది. వాహనాలు నడిపే వారికి కూడా శిక్షలు పడిన సంఘటనలు గతంలో చూశాం. వాళ్లకు ఆరోగ్యం దెబ్బతినడమే గాకుండా, ఇతరులకు ఇబ్బంది కలిగించిన పరిస్థితులు గతంలో చాలా ఉన్నాయి. అటువంటి సంఘటనలు కోకొల్లలుగా చెప్పవచ్చు.

హైదరాబాదులోని ధూల్‌పేట్ గుడుంబాకి ప్రతీక. అక్కడ గుడుంబా తయారు చేసి అన్ని ప్రదేశాలకు పంపిణీ చేసిన సందర్భాలు గతంలో ఉన్నాయి. అక్కడికి పోవాలంటే భయపడేవాళ్లు. అక్కడికి పోతే వాళ్లు కొట్టుకుంటారా, మమ్మల్ని కొడతారా అని భయపడే పరిస్థితులను చూశాం. కానీ ఈరోజు ఆ పరిస్థితి లేదని గట్టిగా చెప్పగలను. ఎందుకంటే, రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్ అధికారులు అందరూ కలిసి, గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆదేశాల మేరకు ఒక ప్రణాళిక ప్రకారం దాన్ని నిర్మూలన చేసి, వాళ్లకి ప్రత్యామ్నాయం కూడా చూపించారు. ఆ ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికే చెందుతుందని గట్టిగా చెప్పగలను. ఎవరైతే చేయలేని వారుంటారో వాళ్లకి ఇదంతా చూస్తుంటే బాధ కలుగుతుంది. ఎన్నో గ్రామాలలో వేలాది మంది ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఉంది. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ మూడు సంవత్సరాలలో గుడుంబాను నిషేధించడం జరిగింది. గుడుంబాను పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో యాక్షన్ తీసుకుంటున్న సమయంలో ఒక ఉదాహరణ చెబుతాను. గౌరవ మంత్రి లక్ష్మారెడ్డి గారు హాస్పిటల్స్ అన్నింటికీ ఒక సూచన చేయడం జరిగింది. గుడుంబాను నిషేధించాం, దానికి అడిక్ట్ అయిన వాళ్లు తాగకపోతే బతకలేని పరిస్థితి, వాళ్లు పిచ్చిపిచ్చిగా చేస్తున్నారు, వాళ్లను హాస్పిటల్స్‌కి తీసుకురావలసిన అవసరం ఉంది, ఎక్కువ సంఖ్యలో మంచాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ గుడుంబాకు అడిక్ట్ అయిన వాళ్లు ప్రాణాలు వదలడం, వాళ్ల కుటుంబాలు ఛిన్నాభిన్నం అయిన పరిస్థితులున్నాయి. వాళ్ల కుటుంబాలు బాగు పడాలని కెసిఆర్ గారు పూర్తి బాధ్యత తీసుకొని, దీన్ని పూర్తిగా నిర్మూలించాలని నిర్ణయం తీసుకొని, దీన్ని నిర్మూలిస్తే వాళ్లంతా ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని భావించి చర్యలు చేపట్టారు.

గతంలో గుడుంబాను ఎలా తయారు చేసే వారంటే – స్వచ్ఛమైన విప్పపువ్వుతో తయారు చేసేవారు. కానీ ఈరోజు వ్యాపార ధోరణితో యూరియా, నవసారం, కొంత బెల్లం, పాత చెప్పులు,రబ్బరు .. ఇవన్నీ కలిపి తయారు చేస్తున్నారు. నేనేదో మాట వరుసకి ఇది చెప్పడం లేదు. మేము మహబూబ్‌నగర్‌లో స్వయంగా చూశాం. గుడుంబా తయారు చేయవద్దని మేము కౌన్సిలింగ్ చేయడానికి వెళ్లినపుడు ఎలా తయారు చేస్తారని మేము అడిగితే వాళ్లు చెప్పింది ఇది. ఇలాంటిది తాగి, దానికి బానిసలై వేలాది మంది ప్రాణాలు తీసుకున్నారు. రాష్ట్రంలో 2849 గ్రామాలలో దీన్ని ఐడెంటిఫై చేయడం జరిగింది. 7856 మంది దీనికి బానిసలై, వాళ్ల కుటుంబాలు దాని మీద ఆధారపడి వ్యాపారం చేసుకుంటున్నారని గుర్తించడం జరిగింది. ఈ పని చేస్తే బాగా సంపాదించవచ్చని, తొందరగా సేల్ అవుతుందని దానికి పూర్తిగా అడిక్ట్ అయి, ప్రతి ఒక్కరూ అలవాటు పడే పరిస్థితి ఏర్పడింది. వీళ్లందరిపై కేసులు కూడా పెట్టడం జరిగింది. దీన్ని నిషేధించాలని పూర్తి బాధ్యత తీసుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో వీళ్లందరినీ బైండోవర్ చేసుకుంటూ, కేసులు పెడుతూ, వారికి పునరావాసం ఏర్పాటు

చేయడానికి రూ.157.72కోట్లను వెచ్చించడం జరిగింది. కులాలకు, మతాలకు అతీతంగా ఎవరైతే పేదవాళ్లున్నారో వాళ్లను ఆదుకోవడానికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న ముఖ్యమంత్రిగారు వీళ్లకు కూడా ప్రత్యామ్నాయం చూపించాలని ఆలోచించారు.

తెలిసో తెలియకో చేస్తున్న ఈ వ్యాపారాన్ని నిర్మూలించి వీళ్లకు ప్రత్యామ్నాయం చూపిస్తే బాగుపడతారని, మన రాష్ట్రం ఆరోగ్యంగా ఉంటుందని ఆలోచించారు. వాళ్లకు ఇష్టమున్న వ్యాపారం చేసుకోవాలని ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున ఇస్తూ రూ.157.57కోట్లను వెచ్చించడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో మేము స్వయంగా వెళ్లాం. ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున సుమారుగా 680 మందికి తమకు ఇష్టమున్న వ్యాపారం చేసుకోవడానికి ఇవ్వడం జరిగింది. ఒకవేళ మళ్లీ గుడుంబా తయారీలోకి వెళితే కేసులుంటాయి, గవర్నమెంటు ద్వారా పొందుతున్న లబ్దిని వెనక్కి తీసుకుంటారని చెబితే – మేము తప్పు చేశాం, మా పిల్లలు బాగుపడకుండా మేమే వారికి ద్రోహం చేస్తున్నాం, గౌరవ ముఖ్యమంత్రిగారు మమ్మల్ని ఆదుకుంటారు, ఈ వ్యాపారం చేయం, మంచి పనులు చేసుకుంటూ, మీరిచ్చే ఆర్థిక సహాయంతో మా పిల్లలను చూసుకుంటామని వాళ్లు చెప్పడం జరిగింది. ప్రభుత్వ సహకారంతో వాళ్లు ఏర్పాటు చేసుకుంటున్న షాపులను ఓపెన్ చేయడానికి ఎమ్మెల్సీలుగా మేము రెండు మాసాల క్రిందవెళ్లినపుడు వాళ్లు చెప్పిందేమంటే–టిఆర్‌యస్ ప్రభుత్వం మమ్మల్ని ఆదుకుంటోంది, కెసిఆర్‌గారు మాకు దారి చూపించారని గట్టిగా చెప్పారు. మళ్లీ గుడుంబా వ్యాపారంలోకి పోతే శిక్షపడుతుందనే భయం వాళ్లలో ఉంది. ఆ భయం లేకపోతే అది మళ్లీ విచ్చలవిడిగా జరుగుతుంది. టిఆర్‌యస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని 31 జిల్లాలలో మన ముఖ్యమంత్రిగారు తీసుకున్న చర్యల వల్ల, రాష్ట్రం మొత్తం గుడుంబా రహిత రాష్ట్రంగా ఉందని నేను గర్వంగా చెబుతున్నాను. ఎందుకంటే ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ముఖ్యమంత్రిగారు మాకు దేవుడు, మాకు వరాలు ఇచ్చారు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు అని గుడుంబా వ్యాపారం మానేసిన వాళ్లు చెబుతున్నారు. జరుగుతున్న చెడును నిర్మూలించినట్లయితే రాష్ట్రం బాగుంటుందని, దానికి గౌరవ ముఖ్యమంత్రిగారు పూర్తి బాధ్యత తీసుకొని ఆవిధంగా చర్యలు తీసుకుంటున్నందుకు నేను వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు**:– థ్యాంక్యూ సార్. గుడుంబా ఆరోగ్యానికి హానికరమని మనందరికీ తెలుసు. అంతేగాకుండా సమాజం మీద ఒక పెద్ద భారం వేస్తోంది. గుడుంబా అన్నది ఈరోజు, నిన్న, మొన్న పుట్టింది కాదు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి గుడుంబాను తయారు చేస్తూనే ఉన్నారు, పంపిణీ చేస్తూనే ఉన్నారు. ఎన్నో ప్రభుత్వాలు, ఎంతోమంది ముఖ్యమంత్రులు, ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ సక్సెస్ కాలేకపోయారు. రిహాబిలిటేషన్‌కోసం ప్రకటనలు కూడా చేశారు. కిరణ్ కుమార్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు నేను స్వయంగా వారి వెంట ధూల్‌పేటకు వెళ్లడం జరిగింది. హైదరాబాదులోని ధూల్‌పేటలో 90శాతం మంది ఈ గుడుంబాను తయారు చేస్తుంటారు.

**1.20 మ.** అధ్యక్షా, హైదరాబాదులోని ధూల్‌పేట్‌లో 90 శాతం మంది గుడుంబా తయారు చేస్తూంటారు. శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, నేను కూడా స్వయంగా వారితో కలిసి ధూల్‌పేట్‌కు వెళ్ళడం జరిగింది. అప్పుడున్న ముఖ్యమంత్రి మరియు అధికారులు కొన్ని ప్రకటనలు చేశారు. కానీ, ఏదీ కూడా అమలులోకి రాలేదు. వాళ్ళు గుడుంబాను అదేవిధంగా తయారుచేస్తూనే ఉన్నారు. వారి జీవితాల్లో ఎలాంటి మార్పూ రాలేదు. ధూల్‌పేటలో వారి పరిస్థితి చూస్తే ఎంత దీనంగా ఉంటుందో చెప్పలేము. ఒక కాటేజ్ ఇండస్ట్రీ క్రింద ప్రతీ ఇంట్లో తయారు చేస్తూ ఉంటారు. చిన్న చిన్న ఇళ్ళుంటాయి. తయారు చేసే వారిలో ఎక్కువ సంఖ్యలో మహిళలే ఉంటారు. చిన్న పిల్లలు కూడా ఎక్కువగా ఉంటారు. వారందరూ కూడా గుడుంబా తయారీలో ఉపయోగించే కుళ్ళిపోయిన పళ్ళు, కుళ్ళిపోయిన బెల్లం... అదంతా చూస్తే... చాలా హీన పరిస్థితి అధ్యక్షా. మనం వెళ్ళి చూడలేము, ఆ వాసన భరించలేము. అప్పట్లో ఎన్ని ప్రయత్నాలు చేసినా కూడా వాళ్ళు ఆ విధంగానే జీవితాన్ని గడుపుతూ ఉన్నారు.

అధ్యక్షా, ఇదొక పెద్ద "సోషల్ ఈవిల్ ". దీన్ని రూపుమాపే బాధ్యత కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వానిది మాత్రమే కాదు. Every citizen of Telangana has to take responsibility to eradicate this social evil. ఈ సామాజిక రుగ్మతను నిర్మూలించే బాధ్యత కేవలం ప్రభుత్వానిదే అనే ఆలోచన కరెక్టు కాదు. దీనిలోకి జర్నలిస్టు మిత్రులు రావాలి. టీచర్లు రావాలి. చదువుకున్న వారు రావాలి. రాజకీయ నాయకులు రావాలి. అందరూ కలిసికట్టుగా ప్రయత్నం చేసినప్పుడే ఈ పోరాటంలో మనం విజయం సాధించగలం. గుడుంబా మీద ప్రస్తుతం చేస్తున్న యుద్ధాన్ని గౌరవ

ముఖ్యమంత్రి శ్రీ చంద్రశేఖర్ రావు గారే స్వయంగా ప్రకటించారు.

01.09.2015 నుండి గుడుంబా మీద యుద్ధం మొదలైంది. ఆ ఆలోచన ముఖ్యమంత్రిగారికి ఎందుకు వచ్చిందంటే, వరంగల్‌లో ఒక బహిరంగ సభలో మాట్లాడిన తరువాత అక్కడున్న కొందరు మహిళలు ముఖ్యమంత్రిగారి దగ్గరకు రావాలని, వారిలో ఉన్న ఆవేదనను, వారి ఫీలింగ్స్‌ని ముఖ్యమంత్రిగారితో చెప్పాలని ఎంతో ప్రయత్నం చేశారు. వాళ్ళని రానీయకుండా పోలీసు వారు అడ్డుకుంటుంటే, అది చూసిన ముఖ్యమంత్రి గారు ఆ మహిళలందరినీ నా దగ్గరకు పంపించాలంటూ అక్కడ విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు ఆదేశాలివ్వడంతో, ఆనాడు ఆ మహిళలు గౌరవ ముఖ్యమంత్రిగారిని కలవడం జరిగింది. వారందరూ కూడా ఒక్కటే చెప్పడం జరిగింది. "అయ్యా, మా జీవితాలన్నీ కూడా నాశనమైపోతున్నాయి. మా పిల్లల భవిష్యత్తు పాడైపోతోంది. మా మగవాళ్ళందరూ ఎక్కడికీ పనుల కోసం పోకుండా రోజూ గుడుంబా తాగి వాళ్ళ ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు. వాళ్ళు చనిపోవడంతో మేము ఎంతోమంది విధవలుగా మారిపోయాం. మా జీవితాలు నాశనమైపోతున్నాయని" వారి ఆవేదనను ఆనాడు ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారి మనస్సు చాలా సున్నితమైన మనస్సు. ఈ విషయం మనందరికీ తెలుసు. రాష్ట్రమంతటికీ తెలుసు. ఏ ఆవేదననైనా వారు భరించలేరు. వారు ఖచ్చితంగా వెంటనే అందుకు తగిన నిర్ణయాన్ని తీసుకుంటారు. మంచి కార్యక్రమమైనప్పుడు, ఇన్ని జీవితాలు బాగుపడుతున్నప్పుడు, ఇంతమంది చెప్తున్నప్పుడు వారి జీవితాలు బాగుపడాలని, వారు వెంటనే ఆరోజు "War against Gudumba" అంటూ ఒక ప్రకటన చేశారు. అక్కడి నుంచే గుడుంబాపై యుద్ధం మొదలైంది. చాలా పకడ్బందీగా, ఎక్సైజ్ శాఖతోపాటు పోలీసు వంటి అనేక ఇతర శాఖలను కూడా కో-ఆర్డినేట్ చేసి, చాలా చిత్తశుద్ధితో గుడుంబాని శాశ్వతంగా నిర్మూలించడానికి ఎంతో ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా చూస్తే, ధూల్‌పేటలోని 90 శాతం మందికి ఆర్థిక సహకారం లభించింది. ఆర్థిక సహకారమంటే వాళ్ళు బ్యాంకుల చుట్టూ తిరగడం కాదు. వారికి నేరుగా, నూటికి నూరు శాతం సబ్సిడీతో ప్రతీ కుటుంబానికి రూ.2.00 లక్షల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సహకారాన్ని అందించింది.

ఈ ప్రభుత్వం పేదవాళ్ళ జీవితాలు బాగుపడాలని వారిపట్ల concern చూపిస్తోంది. అందుకే బంగారు తెలంగాణ అంటూ ఉన్నాం. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహకారం వల్ల గుడుంబా తయారు చేయడాన్ని మానేసిన వారి జీవితాలు చాలా మారాయి. ఈరోజుకు కేవలం ఒకటి లేదా రెండు శాతం మాత్రమే గుడుంబా తయారు చేస్తున్నారు. తక్కిన వాళ్ళందరూ కూడా గుడుంబా తయారీని మానేసి వినాయకుడి విగ్రహాలు, అమ్మవారి విగ్రహాలు తయారు చేయడాన్ని వృత్తిగా మార్చుకున్నారు. సుమారు 5039 మందికి తెలంగాణ ప్రభుత్వం నేరుగా ఆర్థిక సహకారం అందించింది. కేవలం ఒక కులమని కాదు. అందులో ఎస్సీలున్నారు, ఎస్టీలున్నారు, బీసీలున్నారు మరియు లోథాలున్నారు. గుడుంబాని ఎక్కువగా లోథాలు తయారుచేస్తూ ఉంటారు. వేరేవాళ్ళు చాలా తక్కువ సంఖ్యలో చేస్తూ ఉంటారు. కానీ వాళ్ళని రోడ్డుపై పడేయకుండా, వీరందరికీ కూడా పునరావాసం కల్పించి, వాళ్ళకి ఏదైనా ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతోనే సుమారు 5000 మందికి రూ.2.00 లక్షల చొప్పున ఆర్థిక సహకారం అందించడం జరిగింది.

పునరావాసంలో భాగంగా ఆటోమొబైల్ ఇండస్ట్రీస్, ఫుడ్ స్టాల్స్, టెంట్‌హౌస్‌లు, ఎలక్ట్రికల్ గూడ్స్, పశువులకు సంబంధించిన దుకాణాలు, కిరాణా జనరల్ స్టోర్స్, లేడీస్ ఎంపోరియమ్‌లు కూడా ఉన్నాయి. అక్కడ ఎక్కువ సంఖ్యలో మహిళలున్నారు కాబట్టి, లేడీస్ ఎంపోరియమ్‌లు కూడా ఏర్పాటు చేశారు. పునరావాసం పొందిన వారి జీవితాల్లో మార్పులు కూడా కనిపిస్తున్నాయి. వారి ముఖాల్లో సంతోషం కనిపిస్తోంది. వారి పిల్లల భవిష్యత్తు కూడా మెరుగుగా కనిపిస్తోంది. అదీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి గారి ఆలోచన. ఆ ఆలోచనతోనే మనం ఈరోజు ముందుకెళ్తున్నాం. ఈ విధంగా ఒకటి కాదు, రెండు కాదు. అనేక కార్యక్రమాల్లో చాలా ముందుకు వెళ్తున్నాం కాబట్టే, కేవలం రెండు సంవత్సరాల అతి తక్కువ సమయంలోనే 98 శాతం వరకు గుడుంబాను నిర్మూలించడం జరిగింది. ఇంకా మిగిలింది కేవలం 2 శాతమే.

ఆ రెండు శాతం గురించి కూడా నేనొక అప్పీల్ చేస్తున్నాను. మనమందరం కూడా కలిసికట్టుగా, కులం, మతం, ప్రాంతం వంటి భేదాలేమీ లేకుండా సమాజంలో అందరం కలిసి మిగిలిన ఆ రెండు శాతం గుడుంబా తయారీని కూడా నిర్మూలించినట్లయితే, నూటికి నూరు శాతం గుడుంబా రహిత రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం తయారవుతుందని, తెలంగాణ ఒక మంచి రాష్ట్రం అవుతుందని ఆశిస్తున్నాను.

ఇప్పటికే తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతోమంది ఆదర్శంగా తీసుకుంటున్నారు. వేరే రాష్ట్రాలు కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నాయి. ఖచ్చితంగా, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ఒక ఆదర్శ రాష్ట్రంగా ఉంటుందని చెప్తున్నాను. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ముఖ్యంగా తమరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**మిస్టర్ ఛైర్మన్ :** థ్యాంక్యూ సార్. ఇప్పటి వరకు జరిగిన లఘు చర్చ ముగిసింది. రేపు సంబంధిత శాఖామాత్యులు దీనిమీద సమాధానం ఇస్తారు.

గౌరవ సభ్యులకు ఒక విజ్ఞప్తి. ఉదయం సభకు వచ్చినటువంటి సభ్యులు, సభా కార్యక్రమం పూర్తయ్యేవరకూ సభలో ఉండడం లేదు. సభ్యులందరినీ సభలో ఉండేవిధంగా చూడవలసిందిగా, ఈ విషయంలో దయచేసి సహకరించవలసిందిగా అందరు విప్‌లకూ విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా శాసనపరిషత్తుకు అలాట్ చేసినటువంటి మంత్రులు కూడా సభా కార్యక్రమం పూర్తయ్యే వరకూ సభలో ఉండాలని ఈ సభనుండి విజ్ఞప్తి చేస్తున్నాను. సభా కార్యక్రమం పూర్తయ్యేవరకు సభలో ఉంటున్నటువంటి సభ్యులకు ప్రధానంగా ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నాను.

నవంబర్ 1వ తేదీ బుధవారం ఉదయం గం.10.00ని.లకు తిరిగి సమావేశం అయ్యేందుకు సభను వాయిదా వేయడమైనది.

(Then the House is adjourned at 1.27 P.M. to meet again at 10.00 A.M. on 1st November, 2017.)

☺☺☺

**"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad."**